# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక : 275 | హైదరాబాద్ | శుక్రవారం 21 - 02 - 2025 | పేజీలు - 6 | వెల.4/-




ఢిల్లీ సీఎంగా రేఖ గుప్తా..

## ప్రమాణం

- రేఖా గుప్తాతో ప్రమాణం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా
- ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా హిందీలో ప్రమాణం చేసిన రేఖ గుప్తా..
- ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ, ఎన్డీఏ కూటమికి చెందిన ముఖ్యనేతలు హాజరు

# దరఖాస్తులు దండిగా..

వారం రోజుల్లో సుమారు 2 లక్షలకుపైగా అర్జీలు

సర్కిల్ కార్యాయాల్లో ప్రతుల సమర్పణ

కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ



హైదరాబాద్

నగరంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు నమోదు చేసి వాటి ప్రతులను సివిల్ సప్లయ్ సర్కిల్ కార్యాలయంలో సమర్పిస్తున్నారు. వారం రోజుల వ్యవధిలోనే సుమారు రెండు లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో హైదరాబాద్ పౌరసరఫరాల పరిధిలోని తొమ్మిది సర్కిళ్లలో మంగళవారం నాటికి 92,892, శివారులోని రంగారెడ్డి జిల్లా, మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా పరిధిలో మరో 1.1 లక్షల వరకు దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. అధికారికంగా గత నాలుగేళ్లుగా కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణ లేకుండా పోయింది. తాజాగా దరఖాస్తుల స్వీకరణకు అదేశాలు జారీ కావడంతో రేషన్ కార్డులు లేని నిరుపేదలు మీ సేవ కేంద్రాలకు క్యూ కడుతున్నారు.

కార్డుల సంఖ్యలో పెరిగిపోవడంతో..

పదేళ్ల క్రితం పౌరసరఫరాల శాఖ సంస్కరణలో భాగంగా కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కోసం



## ఎస్సీ వర్గీకరణలో సీఎం రేవంత్ పాత్ర ఏమీ లేదు

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.
- వర్గీకరణ విషయంలో ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు
- సుప్రీం కోర్టు తీర్పు వల్ల వర్గీకరణకు బాటలు పడ్డాయి.
- ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ఉండాలి
- ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మరో మోసం చేశారు

హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదని విమర్శించారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. కల్వకుంట్ల కవిత నివాసంలో గురువారం దళిత బంధు సాధన సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ' ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదు. వర్గీకరణ విషయంలో ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. సుప్రీం కోర్టు తీర్పు వల్ల వర్గీకరణకు బాటలు పడ్డాయి. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికను



లోక్‌పాల్ జారీ చేసిన

## ఉత్తర్వులపై స్టే

- లోక్‌పాల్ ఆదేశాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు
- న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యంపై ఆందోళన కలిగించే అంశం
- లోక్‌పాల్ రిజిస్ట్రార్, హైకోర్టు న్యాయమూర్తిపై ఫిర్యాదు చేసిన వ్యక్తికి సైతం నోటీసులు
- కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు..!



# కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

- నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎన్నికల ప్రచారానికి సంబంధించి మూడు పోలీస్ స్టేషన్‌లలో రేవంత్ రెడ్డిపై కేసులు
- ఈ కేసుల విచారణ నిమిత్తం కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేశారన్న న్యాయవాది

హైదరాబాద్

నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల వేళ.. ప్రచారంలో భాగంగా ఆయన చేసిన ప్రసంగంపై నాటి బీఆర్ఎస్ పార్టీ నేతలు.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి, హైదరాబాద్‌లోని బేగం బజార్, తిరుమలగిరి, పెద్దవూర, కమలపూర్‌తోపాటు నల్గొండలో మొత్తం తొమ్మిది కేసులు రేవంత్ రెడ్డిపై నమోదయ్యాయి. ఈ కేసుల్లో సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. అలాగే బీజేపీ రిజర్వేషన్లు తొలగిస్తుందంటూ.. గత ఎన్నికల్లో వీడియో సైతం విడుదల చేసిన వ్యవహారంలో ఆయనపై కేసు నమోదు అయింది. ఆ సమయంలో పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి ఉన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. ఈ రోజు కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు -

## జగన్‌తో స్నేహంగా ఉంటూ

# జలదోపిడీకి సహకరించారు



- కాళేశ్వరంతో నీళ్లు రాలేదు కానీ.. వాళ్ల జేబులు మాత్రం నిండాయి
- కాళేశ్వరం కూలిపోయింది.. పాలమూరు కింద ఒక్క ఎకరం ఆయకట్టు రాలేదు
- సాగునీటి ప్రాజెక్టుల విషయంలో పూర్తిగా వైఫల్యం చెందారు
- ఆరోజు జగన్‌తో కేసీఆర్ స్నేహంగా మెలిగారు!: ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కృష్ణా జలాల్లో తెలంగాణకు 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పారని ఆగ్రహం
- జగన్ హయాంలో పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచినా కేసీఆర్ మౌనంగా ఉన్నారని విమర్శ

హైదరాబాద్

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌తో స్నేహంగా ఉంటూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన జల దోపిడీకి సహకరించారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆనాడు ఏపీ ప్రభుత్వం చేసిన జల దోపిడీకి కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని అన్నారు. కాళేశ్వరంపై రూ.లక్షల కోట్లు ఖర్చు చేసే మేడిగడ్డ కూలిపోయింది.. ప్రాజెక్టు వల్ల నీళ్లు రాలేదు కానీ.. వాళ్ల జేబులు నిండాయంటూ బీఆర్ఎస్ నేతలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన జలసౌధలో మాట్లాడుతూ.. కాళేశ్వరం కూలిపోయింది.. పాలమూరు కింద ఒక్క ఎకరం ఆయకట్టు రాలేదని విమర్శలు గుప్పించారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో పూర్తిగా వైఫల్యం



## రైతులకు ఇచ్చిన హామీలు ఏవి

- యూపీ బడ్జెట్‌పై అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు
- ఇది 2024-2025 సంవత్సరపు బడ్జెట్ కంటే 9.8 శాతం ఎక్కువ కావడం విశేషం
- యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి సంబంధించి అనేక హామీలు ఇచ్చినప్పటికీ, అవన్నీ నెరవేరలేదు

## మూడు స్థానాల్లో

# బీజేపీదే గెలుపు



'మాకు అన్ని వర్గాల మద్దతు ఉంది'

కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఉపాధ్యాయులు అండగా ఉన్నారు

కాంగ్రెస్ బీఆర్ఎస్ లు నాటకాలు ఆడుతున్నాయి

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

# జగన్‌తో స్నేహంగా ఉంటూ జలదోపిడీకి సహకరించారు

-మొదటిపేజీ తరువాయి

చెందారన్నారు. "కృష్ణా వాటర్‌లో తెలంగాణకు అన్యాయం జరగొద్దని.. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌కు వివరించా.. పదేళ్ల పాటు అధికారంలో ఉండి.. టెలిమెట్రిక్ ఏర్పాటు చేయలేక పోయారు. పదేండ్ల పాటు తెలంగాణకు కృష్ణా జలాల్లో అన్యాయం జరిగేలా నిర్ణయం తీసుకున్నారు. పాలమూరు రంగారెడ్డి పూర్తి చేయలేదు. పదేండ్ల కాలంలో నీటి కేటాయింపులు సాధించలేదు. శ్రీశైలం, నాగార్జున సాగర్ రిపేర్లను కూడా మేమే ముందుకు తీసుకెళ్తున్నాం" అని ఉత్తమ్ తెలిపారు.

కాళేశ్వరం కూలితే.. స్వయంగా ఎన్‌డీఎస్‌ఏ రంగంలోకి దిగి విచారణ చేపట్టింది. ప్రాథమిక విచారణలోనే.. ప్రాజెక్టు డిజైన్ తప్పు ఉందని స్పష్టం చేసింది. నీళ్లు నింపవద్దని స్వయంగా ఎన్‌డీఎస్‌ఏ లిఖిత పూర్వకంగా లేఖ రాసింది. ప్రాజెక్టుల్లో కమీషన్ కోసం 12 శాతం వడ్డీకి రుణాలు తెచ్చారు.



ప్రాజెక్టుల రుణాలను నెగోషియేట్ చేసి 7 శాతానికి తగ్గించాం." అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

కృష్ణా జలాల్లో తెలంగాణకు 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత బీఆర్‌ఎస్‌దేనని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కృష్ణా జలాల్లో 500 టీఎంసీల కోసం పోరాడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణకు చాలా అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. జగన్ హయాంలో పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచినా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ మౌనంగా ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ, బీఆర్‌ఎస్ నేతల జేబులు మాత్రం నిండాయని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, మేడిగడ్డ కూలిపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు పదేళ్లు అధికారంలో ఉండి కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన విమర్శించారు.

# మూడు స్థానాల్లో బీజేపీదే గెలుపు

**హైదరాబాద్/ భువనగిరి:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలను బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుస్తారిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన అన్నివర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీగా పోటీ చేస్తే ధైర్యం లేదు. అందుకే తెర వెనుక నాటకాలు ఆడుతున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు మూడు డీఏ లను పెండింగ్ పెట్టింది...కాంగ్రెస్ ప్రభుత్వం రెండు డీఏలను పెండింగ్ పెట్టింది. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పరిస్థితి లేదు. కాంగ్రెస్ ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తా అని హామీ ని అమలు చేయడం లేదు. రాహుల్ గాంధీ ,రేవంత్ రెడ్డి డిమాండ్ చేస్తున్న సంవత్సరం పూర్తి రెండు లక్షల ఉద్యోగులు భర్తీ చేసే ఉంటే అశోక్ నగర్ లైబ్రరీ రావాలి. సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ చేయకపోవడంతో పేద విద్యార్థుల బాధ పడుతున్నారు. పేద విద్యార్థులకు ఇస్తాను అన్న విద్య భరోసా కార్డు ఇవ్వలేదు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 317 జీవో తెచ్చి ఉద్యోగస్తులను ఇబ్బంది పెట్టింది.రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన ఏ ఒక హామీ కూడా అమలు చేయడం లేదు. మార్పు పేరుతో అధికారం లో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..ప్రజలకు



ఎలాంటి మార్పు రాలేదు.బి ఆర్ ఎస్ పార్టీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ వచ్చింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే దోపిడీ చూశాం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దోపిడీ చూస్తున్నాం.. కనీసం పార్టీ కి కానీ పదవికి రాజీనామా చేయకుండా ఎంపీ పోటీ చేసే దౌర్భాగ్యం పరిస్థితి తెలంగాణలో ఉందని ఎమ్మెల్యే దానం నాగేందర్ ను ఉద్దేశిస్తూ అన్నారు.

**'మాకు అన్ని వర్గాల మద్దతు ఉంది'**

రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఉపాధ్యాయులు అండగా ఉన్నారన్నారు కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిందని, అన్ని వర్గాలను రేవంత్ సర్కార్ మోసం చేసిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్?బీఆర్ఎస్ లు నాటకాలు ఆడుతున్నాయన్న కిషన్ రెడ్డి.. ఆ రెండు పార్టీలకు ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగే ధైర్యం లేదన్నారు. బీజేపీకి అన్ని వర్గాల మద్దతు ఉందని భువనగిరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్పష్టం చేశారు.

కాగా, వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మొత్తం 23 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా19 మంది చివరకు బరిలో ఉన్నారు. ఈ నెల 3న ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా 10వ తేదీ వరక్కూనామినేషన్ల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 27న పోలింగ్ ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. సాయంత్రం ఓటింగ్ ముగిసే సమయంలో క్యూ లైన్‌లో ఉన్న వారికి టోకెన్ నంబర్లను ఇచ్చి, ఓటింగ్ వేసే ఏర్పాట్లు చేస్తున్నారు.

# దరఖాస్తులు దండిగా..

-మొదటిపేజీ తరువాయి

ఈపీడీఎస్ ఎఫ్ఎస్‌సీ ఆన్‌లైన్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. నిరంతర ప్రక్రియ అంటూ ఆదిలో వచ్చిన దరఖాస్తులు వచ్చినట్లే క్షేత్ర స్థాయి విచారణ జరిపి మంజూరు చేస్తూ వచ్చింది. కార్డుల సంఖ్య పెరిగిపోతుండటంతో మంజూరును నిలిపివేస్తూ దరఖాస్తులు మాత్రం స్వీకరిస్తూ వచ్చింది. దరఖాస్తుల పెండెన్సీ పెరిగిపోవడంతో 2021లో కొత్త వాటి స్వీకరణ ప్రక్రియను నిలిపివేసింది. అప్పటి వరకు వచ? వాటిని 360 డిగ్రీల్లో పరిశీలించి అర్హత గల కుటుంబాలకు కార్డులు మంజూరు చేసింది. అప్పట్లో మొత్తమ్మీద దాదాపు 60 శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. ఆన్‌లైన్ ద్వారా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల చేసుకునే వెసులుబాటు లేకుండాపోయింది.

**ప్రజా పాలనలో..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం నిర్వహించిన ప్రజాపాలనలో పేద కుటుంబాల నుంచి పెద్ద ఎత్తున కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చి చేరాయి. వాస్తవంగా అధికారికంగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ లేనప్పటికీ పేద కుటుంబాలు ఆరు గ్యారంటీల పథకాలతో పాటు ప్రత్యేకంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ప్రభుత్వం కూడా వాటిని ఆఫ్‌లైన్‌లోనే స్వీకరించింది. వాటిని మాత్రం ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. అనంతరం ఇటీవల జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో రేషన్ కార్డులు లేని కుటుంబాలను గుర్తించి విచారణ జరిపింది. వార్డు సభలు ఏర్పాటు చేసి జాబితా ప్రకటిస్తామని ప్రకటించినప్పటికీ.. తీవ్ర వ్యతిరేకత రావడంతో తిరిగి ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తుల స్వీకరణకు సిద్ధమైంది.

# 22 లక్షలకే టెస్లా కార్...

**న్యూఢిల్లీ :** దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మె?దటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచారం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిందో చూద్దాం.భారత ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లి వచ్చారు. ఆ సమయంలో ఆయన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ లతో భేటీ అయ్యారు. దీంతో భారత్ లోకి టెస్లా ఎంట్రీ ఖాయం అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే దేశంలోని వివిధ విభాగాల్లో ఆ కంపెనీలో పని చేసేందుకు ఉద్యోగుల కోసం టెస్లా అన్వేషణ మొదలు పెట్టింది. అందుకు ఉద్యోగ ప్రకటనలను కూడా చేసింది. ప్రస్తుతం టెస్లా ఎప్పుడెప్పుడు భారత్ లోకి అడుగు పెడుతుందా అని చాలా మంది ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నెల నుంచి కార్ల ప్రియులకు టెస్లా కార్లు అందుబాటులో ఉంటాయని కంపెనీ ప్రకటించింది. దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మె?దటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచారం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిందో చూద్దాం.టెస్లా కంపెనీ తన కార్ల ఆవిష్కరణ, అద్భుతమైన పనితీరు, పర్యావరణానికి హాని తలపెట్టకుండా ఉండడం,



అత్యాధునిక డిజైన్, ఫీచర్ల కారణంగా అమెరికాలో ప్రజాదరణ పొందింది. దాంతో పాటు అక్కడి ప్రభుత్వం అందజేస్తున్నప్రోత్సాహకాలు, విస్తృతమైన సూపర్ చార్జర్ నెట్‌వర్క్ ల కారణంగా టెస్లా కార్లు కొనుగోలుదారులను ఆకర్షించాయి. కంపెనీ యజమాని అయిన ఎలోన్ మస్క్ తరచూ సోషల్ మీడియా ద్వారా టెస్లా కంపెనీ కార్ల గురించి ఇన్ఫర్మేషన్ ఇస్తూనే ఉంటాడు. దీంతో జనాల్లో ఎప్పుడూ ఈ కారు గురించిన చర్చలు నడుస్తూనే ఉంటాయి.వాస్తానికి కొన్నేళ్లుగా భారత్ మార్కెట్లో తమ వాహనాలను అమ్మాలని టెస్లా చూస్తుంది. ఎట్టకేలను కంపెనీ నిరీక్షణకు తెరపడింది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నుంచి దేశంలో టెస్లా కార్లు అందుబాటులోకి రాబోతున్నాయి. అయితే.. ప్రస్తుతానికి దేశీయంగా ఉత్పత్తి ప్లాంట్లను నిర్మించడం, ఇక్కడే ఉపాధి అవకాశాలను పెంచడం వంటి కండీషన్లను పక్కనపెట్టి.. బెర్లిన్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయిన వాహనాలను దేశంలో కంపెనీ విక్రయించనుంది. ఇందుకోసం ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబైలలో షోరూంలను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ముంబైలోని బీకేసీ బిజినెస్ డిస్ట్రిక్ట్, ఢిల్లీలోని ఏరోసిటీలో షోరూమ్ లను ఏర్పాటు చేయనుంది టెస్లాటెస్లా తన కార్ల కోసం చాలా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వాడుతుంది. ఈ కార్లు ఒక్క సారి ఫుల్ చార్జీ చేస్తే ఎక్కువ దూరం ప్రయాణించగలవు. ఎలక్ట్రిక్ కార్లు కావడంతో పర్యావరణానికి కూడా హాని కలిగించవు. దీంతో పాటు కంపెనీ లాంగ్-రేంజ్ బ్యాటరీలు, సూపర్ చార్జర్ నెట్‌వర్క్‌లు, డ్రైవర్- ఫ్రెండ్లీ సిస్టమ్ ఏర్పాటు చేసింది. ఇవన్నీ ఉండడం వల్లే టెస్లా కార్లకు అంత క్రేజ్ ఏర్పడింది. సాధారణంగా భారత్ లో జనాభా ఎక్కువ అన్న సంగతి తెలిసిందే. అందుకే ఇతర దేశాలతో పోలిస్తే ఇక్కడ మార్కెట్ విస్తృతంగా ఉంటుంది. పైగా ఇక్కడ మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉంటారు. అలాంటి వారిని టార్గెట్ గా తీసుకుని టెస్లా తన కార్లను ఇక్కడ ప్రవేశ పెట్టాలని భావిస్తోంది. అందుకే వారందరికీ అందుబాటు ధరల్లో ఉండే విధంగా కేవలం రూ.22లక్షలకే టెస్లా కార్లను అందించాలని కంపెనీ ప్రణాళికలను రచిస్తుంది. ఇంకా అంత కంటే తక్కువ ధరకైనా ఇచ్చి మార్కెట్లో తన సత్తా చాటాలని భావిస్తుంది. అదే నిజం అయితే ప్రస్తుతం మార్కెట్ ను ఏలుతున్న కంపెనీలు తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సిందే.

## కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

నమోదు చేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ తిరుపతి వర్మ కోర్టుకు తెలిపారు. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల 23వ తేదీకి వాయిదా వేశారు. సీఎం కోర్టుకు వస్తుండడంతో.. నాంపల్లిలో కోర్టు వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఇక ఈ కేసు తదుపరి విచారణ మార్చి 23వ తేదీకి వాయిదా వేశారు. అయితే టీపీసీసీ చీఫ్ తిరుపతి వర్మ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతగా రేవంత్ రెడ్డి ఉన్న సమయంలో ఈ కేసులను నమోదు చేశారని కోర్టుకు వివరించారు.

## పాలమూరు బిడ్డలకు అండగా ఉంటాం..



**హైదరాబాద:** హైదరాబాద్ నగరానికి వచ్చిన పాలమూరు బిడ్డలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్నంలో 'పాలమూరు బిడ్డలు.. సంక్షేమ సంఘం' కార్యాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం సభ్యులు మంత్రికి బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. భారీ క్రేయిన్‌తో మంత్రిని గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ముంబయ్, పుణే నగరాలలోనే కాకుండా దేశ విదేశాల్లో అనేక ఆకాశ హర్మ్యాలు నిర్మించిన కూలీలు పాలమూరు కార్మికులేనన్నారు. ఎక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తే అక్కడికి వెళ్లి కూలీ పని చేసుకునే జీవించే నిస్వార్థ జీవులు వారన్నారు. నగరంలో పొట్టకూటి కోసం వచ్చి లక్షలాది సంఖ్యలో నివాసం ఉంటున్న పాలమూరు వాసుల కష్ట సుఖాలు, సంక్షేమం కోసం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక సభ్యులు శ్రీధర్ పంతులు, రవీందర్, సంకి సత్యం, గోపాస్ చంద్రశేఖర్, బంగారి బండి, కుర్మయ్య, రాములు, లోకేష్?రెడ్డి, ప్రదీప్ రెడ్డి, గోపాల్, సాయి పాల్గొన్నారు.

## 'ఎస్సీ వర్గీకరణలో సీఎం రేవంత్ పాత్ర ఏమీ లేదు'



-మొదటిపేజీ తరువాయి

బయటపెట్టి.. వెంటనే వర్గీకరణ చేయాలి. దళితుల మధ్య పంచాయతీ పెట్టవద్దు... ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ఉండాలి. ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మరో మోసం చేశారు. వర్గీకరణకు, ఉద్యోగాల కల్పనకు ముఖ్యమంత్రి లింక్ పెడుతున్నారు. వర్గీకరణ వంకతో జాబు క్యాలెండర్ అమలును నిలిపివేయవద్దు. కోర్టు తీర్పు వచ్చి 6 నెలలు గడిచినా ఆలూలేదు చూలు లేదన్నట్లుగా ఉంది. రేవంత్ రెడ్డి మాటలు చెబితే నమ్మరని ఢిల్లీ నుంచి ప్రియాంగా గాంధీని తీసుకొచ్చి హామీ ఇప్పించారు. దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలకు బదులు 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు. ముఖ్యమంత్రికి ప్రభుత్వాన్ని నడపడం చేతకావడం లేదు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిన సీఎం రేవంత్ రెడ్డి..రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుదేలు చేశారు ఇప్పటికే కేసీఆర్ మంజూరు చేసిన దళిత బంధు నిధులను విడుదల చేయాలి. ధైర్యం ఉంటే 18 వేల దళిత కుటుంబాలకు దళిత బంధు డబ్బులను డిమాండ్ చేయాలి. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందే ఈ డబ్బులు విడుదల చేయాలి. ఎస్సీలకు బడ్జెట్ లో 33 వేల కోట్లు కేటాయించి... కేవలం 9800 కోట్లే ఖర్చు చేశారు. ముందుచూపుతో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కు కేసీఆర్ చట్టబద్ధత కల్పించాలి. రేవంత్ రెడ్డిది మనసున్న ప్రభుత్వం కాదు.. మానవత్వం లేదు. రేవంత్ రెడ్డి ఆలోచన చిన్నది ... చూపు పెద్దవాళ్లపైనే ఉంది. అందుకే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి పూలదండ కూడా వేయలేదు. అంబేద్కర్ ఆయన వారసులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారు. అంబేద్కర్ జయంతిలోపు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కేబినెట్ మొత్తం వెళ్లి పూలదండలు వేయాలి. లేదంటే ప్రభుత్వం మూసివేసిన గేట్లను బద్దలుకొట్టి మేమే అంబేద్కర్ ను గౌరవించుకుంటాం. అంబేద్కర్ ని గౌరవించని ముఖ్యమంత్రి... మన ఆకలిని అర్థం చేసుకుంటారా ? , అట్టడుగు వర్గాల వారిని వేలు పట్టుకొని ముందుకు నడిపించాలన్నది కేసీఆర్ ఆలోచన. పేదలు, అణగారిన వర్గాల కోసం పనిచేయాలని కేసీఆర్ ఎప్పుడూ అంటున్నారు. దళితులను ధనవంతులను చేయాలన్న ఉద్దేశంతో దళిత బంధును ప్రవేశపెట్టారు. ఎన్నికల కోసం... రానున్న తరాల కోసం కేసీఆర్ ఆలోచిస్తారు. అన్ని వర్గాలకు ఆత్మబంధువు అంబేద్కర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైంది రెండు మూడేళ్ల తర్వాత బీఆర్ఎస్ పార్టీ అధికారంలో వస్తుంది' అని కవిత స్పష్టం చేశారు.

## తెలంగాణలో రంజాన్ రచ్చ

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో పూర్తిస్థాయిలో మార్పులు కనిపిస్తున్నాయి. మతం హైలెట్ అవుతోంది. అదే పనిగా కుల, మతాలను వాడేసుకుంటున్నారు మూడు పార్టీల నేతలు. తాజాగా రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు గంటపాటు వెసులుబాటు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై బీజేపీ రచ్చ ప్రారంభించింది. నిన్నటి వరకు బీసీ కుల గణనలో ముస్లిం బీసీలు అని పేర్కొడంపై బీజేపీ నేతలు మండిపడ్డారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అయితే బీసీ ముస్లింలు ఏంటి అని, తొలగించాలని డిమాండ్ చేశారు. దానిని తొలగిస్తే బీసీ రిజర్వేషన్ల పెంపు విషయం ఆలోచిస్తామని తెలిపారు. ఇక తాజాగా రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు వెసులుబాటుపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అవకాశం హిందువులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నిస్తోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ సడలింపు విధానం మొదలు పెట్టింది. పదేళ్లు కొనసాగించింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా పాత ఉత్తర్వులనే ఇచ్చింది. వారు స్పెసిఫిక్‌గా ఆ సమయంలో ప్రార్థనలకు వెళ్లాలి కాబట్టి అవకాశం కల్పిస్తున్నారు. గతంలో ఎవరూ అభ్యంతరం తెలుపలేదు. కానీ ఈసారి బీజేపీ దీనిని తప్పుపడుతోంది. ప్రభుత్వం తీరుపై విమర్శలు చేస్తోంది. అలాంటి ఛాన్స్ ఇవ్వడం కరెక్ట్ కాందటున్నారు ఆ పార్టీ నేతలు. ముస్లింలకు అవకాశం ఇస్తే మీకేం ఇబ్బంది అంటున్నారని, హిందువులకు ఇవ్వలేదు కదా అంటున్నారు. ఇక్కడే అసలు రాజకీయం మొదలైంది.బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలకు అధికార కాంగ్రెస్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హిందువుల పండుగలకు కూడా అవసరమైనప్పుడు వెసులుబాటు ఇస్తున్నామని చెబుతోంది. అయినా బీజేపీ హిందువులకు ఇవ్వడం లేదని గట్టిగా వాయిస్

# శాశ్వత పరిష్కారంగా ఎస్సీ వర్గీకరణ జరగాలి

**-భవిష్యత్ లో ఏ కులంలో రిజర్వేషన్ల విషయంలో అసంతృప్తి రావద్దు**
**-ఎస్సీ వర్గీకరణ నివేదిక వచ్చినాకే అసెంబ్లీ సమావేశాలు పెట్టాలి**
**-కమిషన్ నిత్యం ఎస్సీ కులాలకు అందుబాటులో ఉండి వారి ఆకాంక్షలను తెలుసుకోవాలి**
**-అందరికీ న్యాయం జరిగేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూడాలి**
**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ**



హైదరాబాద్ ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):
ఎస్సీ రిజర్వేషన్ అంశం లోతుగా పరిశీలించేందుకు కమిషన్ గడువు పెంచిన నేపథ్యంలో అన్ని కులాలు అప్రమత్తంగా ఉండి మీకు న్యాయం జరగాల్సిన విషయంపై కమిషన్ ముందుకి తేవాలని 58 కులాల సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నా పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకోవాలని కోరారు కమిషన్ ఇంతకు ముందు సమర్పించిన నివేదికలో లోపాలు ఉన్నాయని సీఎం, సబ్ కమిటీ కమిషన్ దృష్టికి తీసుకెళ్ళాం. ఈ నెల 4న కమిషన్ నివేదిక చర్చించకుండానే ఆమోదించారు. అందులో కొన్ని లోపాలు ఉన్నాయని మంత్రివర్గ ఉపసంఘం, కేబినెట్, అసెంబ్లీలో గుర్తించలేదు, చర్చ జరుగలేదు. లోపాలను సవరించే ప్రయత్నం చేయడానికి ప్రభుత్వం సమయం తీసుకోలేదు. గతంలో 4 గ్రూప్ లు ఉండగా ఇప్పుడు 3 గ్రూపులు గా చేయడం వెనుక లోపాలు ఉన్నాయని, నివేదిక లోపభూయిష్టంగా ఉందని చెప్పాం. హేతుబద్ధత, శాస్త్రీయత పరిగణలోకి తీసుకోవాలని కోరాం, ఐతే అక్తర్ నివేదికలో అవే లోపించాయి. మూడు గ్రూపుల్లో ఒక్కో గ్రూప్ నకు ఒక్కో విధానం చూశారు. కొందరికి వెనుకబాటు చూశారు, కొన్ని కులాలకి జనాభా చూశారు. ఇందులో శాస్త్రీయత, హేతుబద్ధత లోపించింది. ఇక్కడ న్యాయం అనే దానికి అర్థం లేదు జనాభా ప్రాతిపదిన రిజర్వేషన్ ఉంది. ఒక్కో గ్రూప్ లో వారి శాతానికి తగినట్లు ఉండాలి. కానీ అవేవీ చూడలేదు దీనివల్ల అందరికీ న్యాయం జరుగలేదని రుజువైంది. గ్రూప్ 4 ఎందుకు రాలేదు, అందులో రావాల్సిన వారెవరు. ఇవేవీ పరిగణలోకి తీసుకోలేదు నిన్న కమిషన్ ను మరోసారి కలిసి లోతుగా అధ్యయనం చేయాలని చెప్పాం. మాలలు మాత్రమే వర్గీకరణను వ్యతిరేకిస్తూ అడ్డుకుంటున్నారు కదా. మిగతా 58 కులాలు వర్గీకరణ కోరుతున్నాయి 57 కులాల సంఘాలకు నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నా.. మరో వందేళ్ల వర్గీకరణకు అన్యాయం జరిగిందనే భవన రాకుండా అప్రమత్తంగా ఉందాం. ఆ విధంగా కమిషన్ నివేదిక, ప్రభుత్వ నిర్ణయం అంత శాస్త్రీయంగా, న్యాయబద్దంగా ఉండాలని కోరుతున్నాం. మాదిగలకు తమ కుల జనాభా మించి లాభం కోరుకోవడం లేదు, అందరికీ రావాలని కోరుతున్నాను 75 ఏళ్ల తర్వాత జరుగుతున్న ప్రక్రియలో ప్రతి కుల సంఘం బాధ్యత ఉంది. ఆయా కులాల నాయకులు, మేధావులు అప్రమత్తంగా ఉండాలి, 10 తేదీ వరకు గల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఫలానా వారివల్ల మేము దోపిడీకి గురయ్యమనే పరిస్థితి రాకుండా చూసుకునే బాధ్యత ఆయా కుల నాయకులకు ఉంది. పూనా ఒడంబడిక జరిగిన సెప్టెంబర్ 24 ను ఇప్పటికీ కొన్ని దళిత సంఘాలు నిరసన దినంగా పాటిస్తున్నారు సెప్టెంబర్ 24న పూనా ఒడంబడిక జరిగిన రోజు అంబేడ్కర్ ఆవేదన వ్యక్తం చేస్తూ కొబ్బరికాయలో కొబ్బరిని తీసుకొని చిప్ప మాత్రమే మాకు ఇచ్చారని చెప్పారు. ఆ రిజర్వేషనపై ఎదిగిన నాయకులే కమ్యునల్ అవార్డ్ వదులుకోవడం ద్వారా స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోల్పోయారు. 93 ఏళ్ల తర్వాత కూడా పూనా ఒడంబడిక పై నిరసన వ్యక్తం అవుతోంది తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో భౌగోళికంగా తెలంగాణ కోరుతున్నామని, ఇంచు కూడా కోల్పోవడానికి కుదరదని చెప్పారు కేసీఆర్ సీమాంధ్ర పెట్టుబడి దారి వర్గం ఒత్తిడికి 7మండలాలు నీట మునిగాయి. 200కి పైగా ఆదివాసీ గ్రామాలు మునిగాయి. ఆదివాసీలు చెట్టుకొకరు, పుట్టకొకరు అయ్యారు. అందువల్ల ఏ మాత్రం నష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మా మీద ఉన్నది. ఎస్సీ వర్గీకరణ జరిగే సమయంలో ఎవరికీ నష్టం లేకుండా ప్రతి కులం భాగస్వామ్యం కావాలి. రిజర్వేషన్ ఫలాలు కోసం అన్ని కులాలు లిఖిత పూర్వకంగా వినతుల ఇవ్వాలి
కమిషన్ తమ వద్దకు వచ్చేవారికి అందుబాటులో ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆఘమేఘాల మీద మళ్లీ కమిషన్ నివేదికను తెప్పించే ప్రయత్నం చేయకుండా పూర్తి స్థాయిలో సమయం వెచ్చించే చూడాలి. గతంలో ప్రభుత్వం కొంత ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 10వ తేదీ వరకు గడువు ఉన్నా 2న తెప్పించుకున్నారు. శాస్త్రీయత, హేతుబద్ధత లేకుండా నివేదిక తెప్పించి లోపాలు సవరించని కారణంగా మళ్లీ గడువు పొడిగించాల్సి వచ్చింది. మార్చి 10 వరకు గడువు పెంచినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు 9వ తేదీ రాత్రి వరకు కూడా ప్రతి కులంపై లోతుగా అధ్యయనం చేయాలి మార్చి 1 నుంచి 5వరకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెడుతున్నట్లు ప్రచారం ఉంది. ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం పెడుతున్నట్లు సమాచారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు 1 నుంచి పెట్టడం అంటే మళ్లీ ఒత్తిడి చేస్తున్నారేమో మూడు గ్రూపులుగా చేసి హేతుబద్ధత లేకుండా చేశారు గ్రూప్ బీలో మాదిగల తర్వాత ఉన్న 17 కులాలు జనాభా 40 వేలు మాత్రమే. సీ గ్రూప్ లో మాలలు కానీ ఇతర కులాలై 2.44లక్షలు ఉన్నారు. ఇందులో అభివృద్ధి చెందిన వారితో మరో గ్రూప్ ఏర్పాటు చేయాలి. 31.32.043 సింగిల్ మాదిగ జనాభా అండగా మాల, మాల అయ్యవార్ కలిపి 15.32 లక్షలు ఉంటుంది. మాలలు డీ గ్రూప్ లో చేర్చాలి, అందులోని అభివృద్ధి చెందని వారిని సీ లో ఉంచాలి .

**మాజీ ఎంపీ బి వెంకటేష్ నేత**

షమీమ్ అక్తర్ నివేదిక తప్పుల దడకగా ఉంది, అన్యాయం తెలుసుకునేలా తమను జాగృతం చేశారు. గ్రూప్ 3లోని 26 కులాలకు జరిగిన అన్యాయం గమనిస్తే.. 17,71,682 మాలలు 15లక్షలు 27 వేల 143 ఇందులో మెరుగైన అభివృద్ధి పొందిన కులాలు, అభివృద్ధికి నోచుకోకుండా సంచార జీవితం గడుపుతున్న వారూ ఉన్నారు. ఈ విషయమై మంత్రి వర్గ ఉపసంఘం, కమిషన్ ను కలిసి వివరించాం మాల సాలె మెతకాని కులం 1.33లక్షలు ౦32 =1.65 లక్షలు చూపారు. తెలంగాణలో లేదు, కర్ణాటకలో ఉందంటే కమిషన్ చైర్మన్ ఆశ్చర్యపోయారు. మహర్ 31,938 ఉంది. నేతకానీలు మహర్ సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారు. నేతకాని, మహర్ ఒకటే అని ఈ సర్టిఫికెట్స్ చెప్తున్నాయి. గ్రూప్ 3లో బలహీనంగా ఉన్న వారిని అందులోనే ఉంది, అభివృద్ధి చెందిన వారిని 4వ గ్రూప్ గా చేయాలి.

# మీరు ఫైన్ వేస్తే.. మేమ్ కట్ చేస్తాం..!

మెదక్ ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):
ద్విచక్ర వాహనం పై ముగ్గురు వెళ్తే పోలీసులు వేసిన ఫైన్ రెండు రోజులు మెదక్ లో సిగ్నల్స్ పని చేయకుండా పోయాయి. సిగ్నల్స్ ఎందుకు పనిచేయడం లేదని ఆరా తీస్తే మాకే ఫైన్ వేస్తే ఊరుకుంటామా... అనే ధోరణిలో విద్యుత్ శాఖ అధికారుల సమాధానం విస్మయం కలిగించింది. మెదక్ పట్టణంలో ఈ నెల 14 న ముగ్గురు ట్రాన్స్ కో సిబ్బంది బైక్ పై వెళ్తుంటే ట్రాఫిక్ అధికారులు ఫోటో తీసి ఫైన్ వేశారు. ట్రాఫిక్ సిబ్బంది ఫైన్ వేయడం పై ట్రాన్స్ లో అధికారులకు కోపం వచ్చింది. మన కరెంట్ తో నడిచే సిగ్నల్స్ వద్ద మనకే జరిమానా వేస్తారనుకున్నారేమో వారికి ఉన్న అధికారంతో పట్టణంలోని రాందాస్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ కు కరెంట్ కట్ చేశారు. 18న, 19న కూడా ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయకపోవడంతో టెక్నికల్ సమస్యగా పోలీసులు భావించారు. బుధవారం సిగ్నల్ వద్ద పరిశీలించగా కరెంట్ సరఫరా లేదు. దీనితో ట్రాన్స్ కో ఏఈ సమాచారం ఇస్తే ఎమర్జెన్సీ పనులు చేస్తే మా సిబ్బందికి ట్రిబుల్ రైడ్ ఫైన్ వేస్తే ఎలా అనే సమాధానం వచ్చినట్టు తెలిసింది. బైక్ కు జరిమానా వేయడం వల్లనే సిగ్నల్స్ కు కరెంట్ నిలిపి వేసినట్టు పోలీసులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా ఒకే బైక్ పై ముగ్గురు వెళితే ఫైన్ వేస్తే కరెంట్ కట్ చేయడం ఏమిటి అనే



సందేహం వ్యక్తం అవుతుంది. ట్రాఫిక్ నిబంధనలు అందరికీ వర్తిస్తాయని, ట్రాన్స్ కోకు మారవని పోలీసులు చెబుతున్నారు. కానీ ట్రాన్స్ కో అధికారులు మాత్రం ఫైర్ ప్రమాదం జరిగితే ఎమర్జెన్సీలో వెళ్ళినప్పుడు ఫైన్ చేశారని, అందువల్లే కరెంట్ కట్ చేసినట్టు చెబుతున్నారు. పోలీసులు ఫైన్ వేసింది 14 న, మెదక్ లో ఫైర్ ప్రమాదం జరిగింది 17 న కావడం గమనార్హం. ఫైన్ పేరుతో సిగ్నల్ కరెంట్ కట్ చేయడం పై విద్యుత్ శాఖ పై విమర్శలు వస్తున్నాయి. దీని పై ట్రాన్స్ కో ఏఈ నవీన్ ను వివరణ కోరగా విధి నిర్వహణలో వెళ్తున్న సిబ్బందికి జరిమానా వేధించడం సరికాదన్నారు. విద్యుత్ సిబ్బంది అని చెప్పిన వినకుండా జరిమానా విధించడంతో అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన స్పందన లేదని, ఇందులో భాగంగానే నిబంధనలు విరుద్ధంగా మోటర్ లు లేకపోవడం మూలంగా కట్ చేసినట్టు చెప్పారు.

# భారీగా పెరిగిన పెద్ద గట్టు ఆదాయం

**-హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహణ**



సూర్యాపేట (చివ్వేంల), ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):
ఐదురోజుల పాటు సాగిన పెద్దగట్టు జాతర (లింగమతుల స్వామి ) ఆదాయం పెరిగింది. గత జాతర (2023)లో హుండీ ఆదాయం 25,71,294 రూపాయలు రాగా (2025)31,29 ,686రూపాయ ఆదాయం రావడం జరిగింది. 2023లో బంగారం 2.700గ్రాములు, రాగా 2025లో బంగారం రాలేదు. 2023లో వెండి 550గ్రాములు రాగా 2025లో 425గ్రాములు రావడం జరిగింది....ఈ జాతరలో 5,58,392 రూపాయల ఆదాయం పెరిగింది. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నర్సయ్య యాదవ్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుమతి,ఈవో కుశలయ్య, తహసీల్దార్ కృష్ణయ్య,ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లు మంజూరు చేసేందుకు లంచం అడిగిన అధికారి...అడ్డంగా దొరికిన వైనం



కార్వాన్ ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):
లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు ఎస్సీ, ఎస్టీ సెల్ జీఎం ఆనంద్ కుమార్ పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే మాసబ్ ట్యాంక్ లోని తెలంగాణ షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంస్థలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి ఎఫ్ఏసీ జనరల్ మేనేజర్ బొప్పరి ఆనంద్ కుమార్ ను ఆయన కార్యాలయంలో పట్టుకున్నారు. ఓ ఫిర్యాదు దారుడు తనకు 33 లక్షల 32 వేల 350 రూపాయల బిల్లును ప్రాసెస్ చేసేందుకు ఏఓ ను కోరాడు. కాగా ఆ అధికారి బహుమతిగా ఫిర్యాదుదారున్ని రూ. లక్ష 33 వేల లంచం డిమాండ్ చేశాడు. ఈ క్రమంలో ఆ ఫిర్యాదుదారుడు లక్ష రూపాయలు గురువారం మధ్యాహ్నం అధికారి కార్యాలయంలో ఇచ్చాడు. వెంటనే ఏసీబీ అధికారులు దాడులు చేసి ఆనంద్ కుమార్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం



మునుగోడు,ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):
3 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకరా కంటి ఆస్పత్రి,ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించే ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయం మునుగోడు
ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు చండూరు మున్సిపాలిటీ నుండి పేషెంట్లను మునుగోడు వైద్య శిబిరానికి తీసుకురావడానికి రవాణా సదుపాయం కలదు అని అనంత చంద్ర శేఖర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చండూరు మున్సిపాలిటీ వారు తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

**-ఎతెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ**

చండూరు,ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):
పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని,కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్ అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో(సిఐటియు, రైతు,కల్లుగీత కార్మిక సంఘం,చేతి వృత్తిదారుల సంఘం)కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర బడ్జెట్లో మోడీ ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాలకు కేటాయింపులు తగ్గించి,సంపన్నులకు రాయితీలు పెంచిందని, సామాన్య ప్రజలకు తీరని ద్రోహం చేసిందని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.దేశంలో 200 మంది శతకోటీశ్వరులపై 4 శాతం సంపద పన్ను ప్రవేశపెట్టాలని,కార్పొరేట్ పన్ను పెంచాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర హామీ కల్పించాలని ఆయన అన్నారు.భీమా రంగంలో100 శాతం ఎఫ్ డిఐ ఉపసంహరించాలని ఆయన అన్నారు.ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ,ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వారికి అప్పగించడం ఆపాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 50 శాతంకేటాయింపులు పెంచాలని,పట్టణాలకు వర్తింపజేయాలని,ఆరోగ్య రంగానికి,విద్యారంగానికి జిడిపిలో3 శాతం చొప్పున కేటాయించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని



కోరారు.ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీ పెంచాలని,ఎస్సీ ఎస్టీరంగాలకుమహిళ,శిశు సంక్షేమానికి కేటాయింపులు పెంచాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.స్కీం వర్కర్ల గౌరవ వేతనంతో కేంద్రం వాటాను పెంచాలని, రాష్ట్రాలకు నిధులబదిలీ పెంచాలని ఆయన అన్నారు. పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులు,సర్ చార్జీలు రద్దు చేయాలనివారు అన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రజల వ్యతిరేక బడ్జెట్ అని వెంటనే పార్లమెంట్లో ఫైనాన్స్ బిల్లు ఆమోదించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మొగుధాల వెంకటేశం,చేతి వృత్తిదారుల సంఘం నాయకులు చిట్టి మల్ల లింగయ్య,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కత్తుల సైదులు,నల్లగంటి లింగస్వామి,గండూరు వెంకన్న,చినరాజు,కృష్ణయ్య, రమేష్,వెంకన్న,అన్నేపర్తి ఎల్లమ్మ,బక్కమ్మ,చంద్రమ్మ, అలివేలు,కలమ్మ,రేణుక, ముత్తమ్మ,రైతు సంఘం నాయకులుకొత్తపల్లి నరసింహ,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించండి



నిజామాబాద్,ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):
ఆర్మూర్ పట్టణ కేంద్రంలో పీవీఆర్ బాంక్వెట్ హాల్ లో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" వూట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించాలని పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్,ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెకురాని గోపులారం పంచాయతీ కార్యదర్శి



కొండాపూర్,ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):
సర్పంచ్ పదవి కాలం ముగిసిన తర్వాత గ్రామానికి స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులకు వల్లె బాగోగుల పగ్గాలు అప్పజెప్పారు.కొంతమంది పంచాయతీ కార్యదర్శులు గ్రామాల సమస్యలు పరిష్కరించకుండా ఫోన్ ఎత్తకుండా ఉంటున్న పరిస్థితి ముఖ్యంగా కొండాపూర్ మండల పరిధిలోని చర్ల గోపులారం గ్రామ పంచాయతి కార్యదర్శి గ్రామానికి నెలలో ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే గ్రామానికి దర్శనమిస్తున్నారు.గ్రామంలో సమస్యలు చెప్పుకోవడం కోసం పలుమార్లు ఫోన్ చేసిన ఎత్తడం లేదని బాధితులు అంటున్నారు.ఇల్లు రికార్డులో మార్పిడి కొరకు ఖర్చు రూ.4 వేలు అవసరమైతే దానికి రూ.14 వేలు ఖర్చు అవుతాయని బాధితులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో సర్వేలలో సెక్రెటరీ పై అధికారులకు ఫోటో పంపిచ్చుట కొరకు ఒక ఫోటో దిగి సర్వే పూర్తిచేయకుండా వేరే వాళ్లకు అప్పగించి ఇష్టానుసారంగా గ్రామస్తులతో వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల్ లో మీటింగ్ ఉంది,కలెక్టరేట్లో మీటింగ్ ఉందని మీటింగ్ ల పేర్లుతో సాకులు చెప్పి గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్నారన్నరు.గ్రామ సమస్యలు,గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యలు పరిష్కరించని పంచాయతీ సెక్రెటరీ మాకొద్దని తక్షణమే పంచాయతీ కార్యదర్శిని మా గ్రామం నుండి తొలగించండి అని గ్రామస్తులు కోరుతున్నారు.గ్రామంలో సరిగ్గా విధులు నిర్వహించకుండా ఉన్న కార్యదర్శుల పై మండల అధికారులతో పాటు జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM
శుక్రవారం 21 - 02 - 2025

# సమాజాన్ని చైతన్యం చేయటంలో కవుల పాత్ర కీలకం : జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):** సమాజ చైతన్యానికి కవులు, కళాకారుల పాత్ర కీలకమైన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమం, కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సమాజాన్ని నిత్యం చైతన్యవంతం చేయడానికి కవులు, కళాకారుల రచనలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు . తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు, కళాకారుల పాత్ర గొప్పదని అన్నారు. ఒక అక్షరం లక్ష మెదళ్ల కదలికని ప్రజాకవి కాళోజీ మాటలు అందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు. కదిలేది కదిలించేది కవిత్వమని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న కవులు కళాకారులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల భాగంగా కవి సత్తిబాబు రచించిన ప్రయాణం బాల్యం నుంచి అనే కవితా సంపుటిని జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం ఉపాధ్యక్షుడు జేవీ కుమార్ చేపూరి తొలిపలుకులతో సభ ప్రారంభం కాగా ప్రముఖ కవి, రచయిత వసీరా కవితా సంపుటిని సమీక్షించారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ మోటూరి నారాయణరావు సమన్వయంతో ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా



నిర్వాహణలో కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో శేరిలింగంపల్లి కవులు పావనేశ్వరి నిమ్మగడ్డ సుమ చంద్ర కొలచన విజయభారతి సిహెచ్ ఉషారాణి రావినూతల జగదీశ్వరి, డాక్టర్ రమ్య స్వరూప్, ముడుంబై మంజుల రాణి, మల్కని విజయలక్ష్మి, శ్రీ చంద్ర ప్రకాష్ గుప్తా విశ్వనాథ రెడ్డి గూండ్ల నారాయణ మాచవోలు శ్రీధర్ రాభమిడిపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు, ఎం వి చంద్రశేఖర రావు, కవి సత్తిబాబు లు హాజరయ్యారు.. శేరిలింగంపల్లి రచయితల సంఘం కోశాధికారి భీమా శ్రీనివాస్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ భూ కార్యక్రమంలో. స్థానిక కాంగ్రెస్ నాయకులు యం.రఘునందన్ రెడ్డి, ఉరిటి వెంకట్రావు, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం హాజరైన పలువురు ముఖ్య నేతలు

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి
- చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్

**మొయినాబాద్,ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):** నగరంలోని మొయినాబాద్ మున్సిపాలిటీ వార్డు కార్యాలయంలో యేన్కేపల్లి మరియు జీవన్ గూడ చౌరస్తాలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన జరిగింది.ఈ ప్రతిష్టాపనకు పలువురుహానియోజకవర్గం నాయకులు బిజెపి మోర్చా జిల్లా నాయకులు హాజరయ్యారు. బిజెపి స్టేట్ సెక్రెటరీ ఉమాదేవి మాట్లాడుతూ చత్రపతి శివాజీ 395 జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ శివాజీ తల్లి అతనికి పుట్టిన భూమి పైన, ప్రజల పైన ప్రేమ కలుగునట్లు విద్యాబుద్ధులు నేర్పింది. చిన్నప్పటినుండి భారత రామాయణ బలి చక్రవర్తి గాథలు చెప్పి వీర లక్షణాలు మొలకింప చేసింది.పరమత సహనం,స్త్రీల పట్ల గౌరవం తన తల్లివద్దనే నేర్చుకున్నాడు.తన తండ్రి పొందిన పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో శివాజీ యుద్ధ తంత్రాలలో నిష్ణాతుడయ్యాడు. సకల విద్యలు తెలుసుకొన్న శివాజీ మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలు మొదలు పెట్టాడు.యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు.మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేసాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి,వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడు.ఒకసారి శివాజీ సైనికాధికారి ఒక చిన్న ముస్లిం రాజును ఓడించి అతడి అందమయిన కోడలును తీసుకొచ్చి శివాజీ ముందు ప్రవేశపెట్టాడు.శివాజీ ఆమెతో "నా తల్లి కూడా మీ అంత అందమయినది అయిఉంటే నేను కూడా అందంగా ఉండేవాడిని" అంటూ ఆమెను తల్లిలా గౌరవించి కానుకలతో ఆమె రాజ్యానికి పంపించాడు. శివాజీ లౌకిక పాలకుడు. శివాజీ అన్ని మతాలకు అనుకూలంగా ఉండి,అన్ని మతాల ప్రజలను బాగా చూసుకునేవాడు.ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేసినప్పటికీ ఆయన పాలనలో ముస్లింలు తగిన విదంగా గౌరవించబడ్డారు.అని అమే చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య,గ్రంథలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,పా మీద భీమ్ భారత్,మాలిపెద్ది శంకర్ జి అప్,ఉమాదేవి, పెద్దపులి శ్రీరాములు,షాబాద్ దర్శన్ టిపిసిసి మెంబర్, మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచ్ హిమాయత్ నగర్, ముదిగొండ రవి యాదవ్, మొయినాబాద్ సబ్ ఇన్స్పెక్టర్





నయీముద్దీన్,మాజీ ఎంపిటిసి గణేష్ రెడ్డి,కొత్తపల్లి భీమేందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు,ముదిగొండ ప్రభాకర్ యాదవ్ బిజెపి యేన్కేపల్లి గ్రామ అధ్యక్షులు,చిట్టి మిల్ల దామోదర్ రెడ్డి, కుమ్మరి రాము మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, పెండ్యాల శ్రీనివాస్హాబిఆర్ఎస్ యేన్కేపల్లి గ్రామ అధ్యక్షులు, కావలి రమేష్ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్,డాక్టర్ సాయి కిరణ్ గౌడ్,ముదిగొండ సురేష్ యాదవ్,వెలగని చంద్రవాసు గౌడ్,ఈదులకంటి రవి, కావలి ప్రేమ్ కుమార్, ఎలాగని అంజిబాబు, ముదిగొండ యాదగిరి,కటిక శ్యామ్లాల్,కుమ్మరి శివ, సంఘం రమేష్,బత్తుల రాజేష్ గౌడ్,ఈదులకంటి వెంకటేష్, కటిక సురేష్,నాలాటి విగ్నేష్,జల్లెళ్ళ శివ కుమార్, ఎంగని మల్లేష్,చిట్టి మిల్ల ప్రవీణ్ రెడ్డి,పెండ్యాల దానయ్య మాజీ వార్డు సభ్యులు,చిట్టి మిరియాల నరేందర్ రెడ్డి,డా "నలాటి మహిపాల్,నలిటి మహిపాల్(పిరంగి),పెండ్యాల మహేష్,కావాలి ప్రదీప్ జర్నలిస్టు,అమ్డాపుర్ సునిల్ మాజీ వార్డు సభ్యులు,బిజెపి గ్రామ నాయకులు నలటి వెంకటేష్,ఏంగని శ్రీనివాస్, కుమ్మరి మధు,ఎంగని మోహన్,అమ్డాపుర్ మల్లేష్,అమ్డాపుర్ మహేష్,గ్రామ యువకులు, పెద్దలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# గురక కోసం చికిత్సకు వెళితే ప్రాణం తీశారు.

**కొండాపూర్ ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):** ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి గురక వస్తుందని ఆసుపత్రిలో చూపించుకుంటే నయమవుతుందని కుటుంబ సభ్యులు, బంధువులు తెలపడంతో గురకకు చికిత్స తీసుకునేందుకు ఆసుపత్రికి వస్తే ఆపరేషన్ చేసి ఆయన ప్రాణం తీశారు. బంధువుల కథనం ప్రకారం కొండాపూర్ మండలం గారకుర్తి గ్రామానికి చెందిన వెల్దురి శ్రీనివాస్ తరచూ గురక సమస్య వస్తుండంతో చికిత్స తీసుకుంటే తగ్గుతుందని కుటుంబ సభ్యులు తెలపడంతో సంగారెడ్డిలోని పద్మావతి న్యూరో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి బుధవారం మధ్యాహ్నం వచ్చారు. ఆయనను పరీక్షించిన సంగారెడ్డిలోని పద్మావతి న్యూరో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు ముక్కులో బోను పెరిగింది ఆపరేషన్ చేస్తే తగ్గుతుందని తెలిపారు.ఇంత చిన్న విషయానికి ఆపరేషన్ చేయడమెందుకని కుటుంబ సభ్యులు వైద్యులకు తెలపగా లేదు ఆపరేషన్ చేస్తే గురక సమస్య తగ్గుతుందని భరోసా కల్పించారు. కాగా ఆసుపత్రి వైద్యులు బుధవారం ముక్కులో బోనుకు ఆపరేషన్ చేశారు. అయితే రాత్రి 2.00



గంటలకు శ్రీనివాస్ చనిపోయారని కుటుంబ సభ్యులకు వైద్యులు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఎలా చనిపోతాడని ఆసుపత్రి యాజమాన్యాన్ని ప్రశ్నించగా పేషంట్ కు గుండెపోటు వచ్చిందని వైద్యులు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఎలా చనిపోతారని బంధువులు ఆరోపించారు. మద్యాహ్నం జాయినైతే రాత్రి 2 గంటలకు చనిపోయాడని ఆసుపత్రి యాజమాన్యం తెలుపడంతో ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఎలా చనిపోతారని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి ముందు ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు.

# రాజేంద్రనగర్ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు.




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సంతోష్ ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.వి. సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ (మణికొండ) రామకృష్ణా రెడ్డి,సుబ్రహ్మణ్యం రెడ్డి,ఎం.వి. సుబ్బారెడ్డి–శ్రీ వెంకటేశ్వర కాలనీ వైస్ ప్రెసిడెంట్,కె. రవీందర్ రెడ్డి – పయనీర్ కాలనీ ప్రెసిడెంట్, కుమార్–డైరెక్టర్ మార్కెటింగ్ కమిటీ నార్సింగి,ఇతర కౌన్సెలర్లు అధికారిక సమావేశం కోసం ఆయన నివాసంలో కలిశారు. సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలు,రోడ్ల విస్తరణ, మౌలిక సదుపాయాల మెరుగుదల,నివాస కాలనీలకు సంబంధించిన సమస్యలపై చర్చించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేను కలిసిన నాయకులు మీడియాతో మాట్లాడుతూ మండలానికి సంబంధించి కొనసాగుతున్న సమస్యలు, భవిష్యత్తు ప్రణాళికలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.సమావేశంలో వివిధ కాలనీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# ముచ్కూర్ లో రెండు,మూడు వార్డులలో నీటి గోస



**భీంగల్,ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):** భీంగల్ మండలంలోని ముచ్కూర్ గ్రామంలో గల కుర్మవాడ,పిప్రి రోడ్ సైడ్ లో గత కొన్ని సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీరు రావడంలేదని, ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన తమ గోడు ఎవరు వినడం లేదని,వచ్చే ఎండాకాలంలో తీవ్రమైన నీటి కొరత ఏర్పడుతుందని మిషన్ భగీరథ నీరు ఇప్పించాలని బుధవారం స్థానిక గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని రెండవ,మూడవ వార్డు ప్రజలు తెలిపారు.గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన కర్నాల బోడ నుండి వచ్చే బోర్ గత పది రోజులుగా పనిచేయకపోవడంతో వీధినల్ల రాక వార్డు ప్రజలు తీవ్ర నీటిఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు భారీ విరాళాన్ని అంద చేసిన ముదిగొండ ప్రభాకర్ యాదవ్

**మొయినాబాద్,ఫి బ్రవరి 20(ప్రజాక్షేత్రం):** మొయి నాబాద్ మున్సిపాలిటీ వార్డు కార్యాల యంలో యేన్కేపల్లి మరియు జీవన్ గూడ చౌరస్తాలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు యెన్కేపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రామ భారతీయ జనతా



పార్టీ అద్యక్షులు ముదిగొండ ప్రభాకర్ యాదవ్ తన వంతు సహాయంగా 1,00,000/– ఒక్క లక్ష రూపాయలు భారీ విరాళం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం చత్రపతి శివాజీ కోసం దేనికైనా నేను వెనుకాడ బోను నా వంతు సహాయంగా నేను ఎల్లవేళలా తోడుంటానని గ్రామ ప్రజలకు మరియు యువకులకు సందేశం ఇచ్చారు. ఇంత పెద్ద బహుమానాన్ని అందచేసినందుకు గ్రామ ప్రజలు యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తడికమళ్ళ రవి పెద్ద కర్మకు హాజరై నివాళులు అర్పించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్





**ఖమ్మం,ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):** పెద్దగోపతి గ్రామానికి చెందిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ తడికమళ్ళ దానియేలు కుమారుడు ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మరణించారు.కీ%××%శే%××% తడికమళ్ళ రవి.పెద్ద కర్మకు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కొణిజర్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు,సురంపల్లి రామరావు,ఓబీసీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, చేరుకుమల్లి రవి,దర్జీ చెన్నారావు,షేక్ మస్తాన్, కోసూరి శ్రీను,జిల్లా మహేష్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్,నరేంద్ర నాయుడు,గుండ్ల కోటి, పరికపల్లి శ్రీను,షేక్ జాన్ పాషా (గన్ను), పుల్లారావు, దరవాత్ శంకర్ నాయక్, ఇనుకొండ రాంబాబు, తోటకూర గోపి, కోటేష్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కొత్తగూడెం త్రీ ఇంక్లైన్ లో ఈ నెల 23న జరగనున్న ఓ వివాహ వేడుకకు, లక్ష్మీదేవిపల్లిలో ఈ నెల 23న జరగనున్న ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. అదేవిధంగా పాల్వంచలో ఇటీవల నూకల రంగారావు తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని, కేసుపాక ప్రసాద్ చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# నేడు బంటారం మండల కేంద్రంలో మేకల సంత.

-మేకలు, గొర్రెల యజమానులు సద్వినియోగం చేసుకోవాలి.. ఏఎంసీ చైర్మన్ మహేందర్ రెడ్డి వెల్లడి.



**బంటారం ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):** నేడు బంటారం మండల కేంద్రంలో మేకల సంత నిర్వహిస్తున్నట్లు మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రతి శుక్రవారం మండల కేంద్రంలో మేకలు, గొర్రెల సంత నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఈ సంతను వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా అమ్మకం, కొనుగోలు దారులకు తెలియజేయునది ఈ ప్రదేశంలో అమ్మకం కొనుగోలుదారులకు అన్ని వసతులు ఈ సంతలో కల్పించబడును కావున ప్రతి వారము దీనిని వినియోగించుకోవాలని వారు వెల్లడించారు.కాగా రేపు నిర్వహించబోయే మేకల సంతకు అన్ని పార్టీల నాయకులు, గ్రామస్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ శంకర్.

-మృతి చెందిన బాలుడు కుటుంబానికి ఆర్థిక సాయం.
-హర్షం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు. స్థానికులు



**బషీరాబాద్ ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం)**
పోలీసులకి కూడా మంచి మనసు ఉంటుందని నిరూపించిన బషీరాబాద్ మండలం ఎస్సై శంకర్. గురువారం బస్సు ఢీకొని మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నాడు. విధి నిర్వహణలో ఎంత కఠినంగా ఉన్న పోలీసులకు కూడా మనస్సు ఉంటుంది అని నిరూపించారు. అవసరమైనప్పుడు వారిలో ఉన్న మంచితనం, మానవత్వం చాటుకుంటారు. బషీరాబాద్ మండల ఎస్సై తన మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని టాకీ తాండాకు చెందిన ఏడేళ్ల శ్రీరామ్ అనే బాలుడు ఆర్టీసీ బస్సు కింద పడి మృతి చెందిన సంగతి తెలిసిందే. కుమారున్ని కోల్పోయి తీవ్ర విషాధంలో ఉన్న కుటుంబానికి తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. తన సొంతంగా రూ. 10వేల ఆర్థిక సాయాన్ని కుటుంబానికి అందజేశారు. పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం పట్ల ఎస్ఐ శంకర్ మంచి మనసును మెచ్చుకున్నారు. మరోవైపు ఆర్టీసీ సంస్థ నుంచి కుటుంబానికి రూ. 15వేల ఆర్థిక సాయం కూడా అందించారు. స్థానికంగా రెండో తరగతి చదువుతున్న శ్రీరాం(7) బుధవారం రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళుతుండగా తాండూరు నుంచి క్యాద్గిర వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపించడంతో బస్సు కింద పడి గాయాలపాలై ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు.

## గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్యం

**షాబాద్ ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):**
గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్యం అందించడం, ఒక కీలకమైన పాత్రని తెలుస్తుంది గత 20 సంవత్సరాల నుండి డాక్టర్ ఖాజా పాష చిన్నపిల్లల నుండి పండు ముసలి వరకు వారికి వైద్యం చేస్తూ ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచినారు. ఆయన ప్రస్తుతం నాగర్ గూడ, గ్రామంలో 24 గంటల వైద్య సేవల అందిస్తున్నారు. నాగర్ ,గూడలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. చేతకాని ముసలివారైనా వారి ఇంటికి వెళ్లి వైద్యం చేయడంతో ప్రజలలో ఎంతో సంతోషంగా పేర్కొంటున్నారు. ప్రస్తుతం నాగరగూడ స్టేజి వద్ద పెద్ద పెద్ద హాస్పటల్ ఉన్నప్పటికీ, రాత్రి 8 గంటలకి గంటలక మూసేస్తుంటారు. కానీ డాక్టర్ కాజా పాషా మాత్రం వైద్యుల చికిత్స నిమిత్తం 24 గంటల వైద్యం చేస్తున్నారు. చికిత్స నిమిత్తం డాక్టర్ ఖాజా పాషా మాత్రం వెనకాడకుండా రాత్రి సమయాల్లో కూడా వైద్యం అందించడంతో పాటు ఆయన చేసే సేవలు మారుమూల గ్రామ ప్రజలు ఆయనను కొనియాడుతున్నారు. డాక్టర్ ఖాజా బాషా తన సొంత గ్రామం కాకపోయినాప్పటికీ నాగర్ కూడా స్టేజి వద్ద భార్య పిల్లలతో కాలం గడుపుతూ వృద్ధులకు, మహిళలకు, చిన్నపిల్లలకు, వైద్యం చేస్తున్న ఘనత



డాక్టర్ ఖజాపాష అని చెప్పుకోవచ్చు ఉన్నాయి కానీ వైద్య నిమిత్తం ఎవరు కూడా ఇంటికి వెళ్లి చికిత్స చేసిన పాపాన పోలేదు, దీంతో డాక్టర్ ఖాజా పాషా గారు రాత్రింబవళ్లు నాగర్ గూడనే తన ఇల్లంటూ పేద ప్రజలకు సేవలు అందించడం ఆయనకు గర్వంగా ఉందని చెప్పడం ఎంతో సంతోషకరంగా ఉందని మారుమూల గ్రామాల ముసలి వాళ్ళ నుండి పేద అట్టడుగు వర్గాల ప్రజల వరకు సేవలందిస్తున్న ఘనత డాక్టర్ ఖాజా పాష, దీనిని రేగడిదోసాడా కడుమూర్, రుద్రారం, చందనవెల్లి, అదేవిధంగా తదితర గ్రామాల ప్రజలు ఆయన చేసే సేవలను కొనియాడుతూ డాక్టర్ కాజా పాషా, మరింత సేవలు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు, డాక్టర్ ఖాజా పాషా,తన సొంత ఊరు కాకపోయినా పేద ప్రజల లకు సేవలందించడమే ముఖ్యమని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో పర్యటించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం,ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):**
తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు,ఖమ్మం నియోజకవర్గాల్లో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమ లాయపాలెం మండలం మహ్మదాపురంలో బోడపట్ల నర్సయ్య గౌడ్ కుమార్తె వివాహం ఈ నెల 21న కాగా ముందస్తుగా వారి ఇంటి వద్ద నూతన వధువును ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. అదేవిధంగా ఖమ్మం నగరం ఏడవ డివిజన్ టేకులపల్లిలో పొదిల పాపారావు భార్య పొదిల పార్వతి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ మంత్రి పొంగులేటి పాల్గొన్నారు.

## విశాఖపట్నం ఆర్డీఓ పై చర్యలు తీసుకోవాలని ఐ అండ్ పిఆర్ మంత్రికి ఫిర్యాదు చేసిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి



**విజయవాడ,ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):**
విశాఖపట్నంలో జరుగుతున్న అవినీతి,భూ అక్రమాలపై వార్తలు రాసిన 'లీడర్' పత్రిక యాజమాన్యానికి ఆర్డీఓ శ్రీలేఖ వారెంట్ నోటీసు జారీ చేయడంపై ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి పి. ఢిల్లీబాబు రెడ్డి రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధికి ఫిర్యాదు చేశారు.విజయవాడలోని మంత్రి పార్ధసారధి క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు ఏపిఎంఎఫ్ బృందం మంత్రిని కలిశారు.ఆర్డీఓ శ్రీలేఖ చర్యలు పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ఉన్నాయని ఢిల్లీబాబు రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ప్రతిష్టకు కూడా మచ్చ తెచ్చేలా శ్రీలేఖ తన పరిధిలో లేని అధికారాలతో జర్నలిస్టులను బెదిరించడం అప్రజాస్వామికమని ఢిల్లీబాబు రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఫిర్యాదును పరిశీలించిన మంత్రి పార్ధసారధి ఆర్డీఓ పై ప్రభుత్వపరమైన చర్యలకు సిఫారసు చేస్తానని తెలిపారు. ఏపిఎంఎఫ్ ఫిర్యాదు మేరకు విశాఖపట్నం ఆర్డీఓపై చర్యలు తీసుకోవలసిందిగా రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్.పి. సిసోడియాకు లేఖ రాస్తానని మంత్రి పార్ధసారథి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఢిల్లీబాబురెడ్డి,ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్, గోదావరి దినపత్రిక ఎడిటర్ బోళ్ళ సతీష్ బాబు పాల్గొన్నారు.

## జ్ఞానసమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యం:స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిన వీరయ్య

-స్వేరోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవం
-జిల్లా అధ్యక్షులుగా మొండితోక ఈదయ్య



**ఖమ్మం,ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):**
జ్ఞానసమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యంగా పనిచేయాలని స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిన వీరయ్య అన్నారు.ఖమ్మం నగరంలో గురువారం జరిగిన స్వేరోస్ సమావేశంలో ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వేరోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య ప్రకటించారు.స్వేరోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా మొండితోక ఈదయ్య, కార్యదర్శిగా రమేష్, ఉపాధ్యక్షులుగా తగరం శ్రీకాంత్,మహేష్,గోవిందరాజు, కోశాధికారి రమణ,అధికార ప్రతినిధి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శిలు సుధాకర్, వెంకన్న,ఆర్గనైజింగ్ సెక్రటరీ మాధవి,కిరణ్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నరసింహరావు, కృష్ణయ్య,మల్సూర్ తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య మాట్లాడుతూ... జ్ఞాన సమాజ నిర్మాణమే లక్ష్యంగా స్వేరోస్ పనిచేయాలని పిలుపునిచ్చారు.

## నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**గండిపేట్ ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చొరవ చూపుతున్నట్లు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మున్సిపల్ లోని పలు వార్డుల్లో మౌలిక వసతులకు కల్పనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఆయన వ్యాఖ్యానించారు. గురువారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రూ.4.23 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సెంట్రల్ లైటింగ్ వైకుంఠ ధామము, కోత్వాల్ కూడా డంప్ యార్డ్ రోడ్డు పనులకు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నియోజకవర్గంలో కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్, నాయకులు కృష్ణారెడ్డి, సురేష్ గౌడ్, అంతారం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన షాబాద్ మండల నాయకులు



**షాబాద ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):**
మండల పరిధిలోని తాళ్లపల్లి మాజీ సర్పంచ్ సమ్మె పెంటయ్య, మారగల నరసింహులు, దోస్వాడ రాజు, బండ మహేందర్ గౌడ్, తదితరులు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలిమినేటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరారు, పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలో చేరిన వారు కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తామని వారన్నారు.

## తెలంగాణ మహిళా కాంగ్రెస్ దేశంలోనే టాప్

- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు
-సంబరాల్లో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):**
రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు లక్షకు పైగా రావడం, దేశంలోనే సభ్యత్వాలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు అన్నారు. ఈ నేపథ్యంలో గురువారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో సంబరాలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సునీత రావు మాట్లాడుతూ దేశంలోనే సభ్యత్వాలో అగ్రగామిగా తెలంగాణ మహిళా కాంగ్రెస్ నిలిచిందని తెలిపారు. ఇది తన విజయం కాదని, సభ్యత్వాలు చేసిన ప్రతి ఒక్క అక్క, చెల్లెల విజయమని చెప్పారు. ఈ మెంబర్షిప్ ల వెనుక అందరి కష్టం ఉందన్నారు. నేడు అన్ని రాష్ట్రాల కంటే పై స్థానంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ నిలబడిందని హర్షం వ్యక్తం చేశారు. ఇక లక్ష సభ్యత్వాలు దాటిన సందర్భంగా సంబరాలు అంబరాన్ని అంటే విధంగా డప్పు వాయిద్యాలతో, బాణాసంచా కాల్చి, నృత్యాలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చిత్తాపురం ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**వలిగొండ,ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):**
యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం ఎంపీపీ ఎస్ పాఠశాలలో గురువారం రోజున స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా పాఠాలు బోధించారు, అధికారుల వేషధారణలో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయనంద్, వెంకటరమణ, విజయ్, హర్సియా బేగం,చైర్మన్ ఎల్లమ్మ,శ్రీశైలం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగికి ప్రధాన మంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహకారం

-అనకాపల్లి ఎంపీ సి.ఎం. రమేష్



**అనకాపల్లి,ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):**
చోడవరం నియోజకవర్గం, బుచ్చయ్య పేటకు చెందిన శ్రీమతి సయ్యపు రెడ్డి సావిత్రి క్యాన్సర్ వ్యాధికి గురై ఆర్థిక సహాయం కొరకు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ ను అభ్యర్థించగా,ఆమె వైద్య ఖర్చుల కోసం సహాయం అందించ వలసిందిగా ప్రధాన మంత్రికి ఎంపీ లేఖ వ్రాసి, ప్రధాన మంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించారు. పి.ఎం.ఆర్.ఎఫ్. నుంచి మంజూరు చేసిన మూడు లక్షల రూపాయల నగదును శ్రీమతి సావిత్రి చికిత్స చేయించు కుంటున్న విశాఖపట్టణంలోని ఆసుపత్రికి ఆన్లైన్ ద్వారా నేరుగా జమ చేసినట్లు ప్రధాన మంత్రి కార్యాలయ అధికారులు ఎంపీ రమేష్ కు లేఖ ద్వారా తెలిపారు. వైద్య ఖర్చుల నిమిత్తం పిఎం సహాయ నిధి నుంచి సహకారం అందించిన ఎంపీ డా. సి.ఎం. రమేష్ కు సావిత్రి, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్ ముమ్మన



**విశాఖపట్నం,ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):**
జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లి నియర్ ఎమ్ఈఎస్ లే అవుట్ నందు సుమారు రూ.19.90 లక్షలు జీవీఎంసీ నిధులుతో నూతనముగా జరుగుతున్న సిసి రోడ్డు పనులను బిజెపి నేత,స్థానిక జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పరిశీలించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్,పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సహాయ సహకారాలతో వార్డుని మరింతగా అభివృద్ధి చేస్తానని అన్నారు. నాణ్యత పాటించి పనులు వేగ వంతం చెయ్యాలని,వాటరింగ్ తప్పనిసరి అని కాంట్రాక్టరుకు కార్పొరేటర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అయిత యెర్రయ్య,టిడిపి సీనియర్ నాయకులు అయిత ఎర్నిబాబు, కూటమి నాయకులు సబ్బవరపు ప్రకాష్, కంచిబోయిన వెంకట సంతోష్,గొర్లి రవి,నొడగల అప్పలరాజు,ఆరిపాక కృష్ణ,అయిత శివ,స్కేటింగ్ మురళి,గ్రామ,కోలని ప్రతినిధులు దువ్వి అప్పారావు,అయిత అప్పలరాజు,బొట్ట కృష్ణ,రెడ్నం హరికుమార్,యల్లంకి సైదులు,సత్యానంద్,ఫణి, అప్పలనాయుడు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ లో ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ,ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ పట్టణ కేంద్రంలో ఎల్లమ్మ గుడి ప్రక్కన వలిగొండ ఫుడ్ కోర్టు హోటల్ ను గురువారం రోజున స్థానిక శాసనసభ్యులు కుంభంఅనిల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బుక్య నాయక్,మండల పట్టణ అధ్యక్షులు సత్తిరెడ్డి ,కంకల కృష్ణయ్య,మాజీ ఎంపీపీ నూతి రమేష్ ,మాజీ మండల అధ్యక్షులు గరిసె రవి,బత్తిని లింగయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్ కుమార్,నాగేష్, అరుణ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసిన ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగ విరమణ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు



**పెందుర్తి,ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):** ఏపీఎస్ఆర్టీసీ లో పనిచేస్తూ పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రతినెలా ఒక వెయ్యి రూపాయల నుండి మూడు వేల రూపాయల లోపు కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలో పెన్షన్ మంజూరు చేయడం జరుగుతున్నది ఈ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు వితంతువులకు మరియు వికలాంగులకు ప్రతినెలా మంజూరు చేసే సామాజిక పెన్షన్స్ కంటే తక్కువగా ఉన్నది కావున రాష్ట్ర ప్రభుత్వం మా పరిస్థితులను అవగాహన చేసుకుని ఆర్టీసీలో పనిచేసే పదవీ విరమణ చేసిన అన్ని కేటగిరీల ఉద్యోగులకు 4000 రూపాయలకు తగ్గకుండా ప్రతినెలా పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లిఖిత పూర్వకంగా తెలియజేయడం జరిగినది ఈ యొక్క విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తగు న్యాయం జరిగే విధంగా ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగ విరమణ చేసిన యూనియన్ సభ్యులకు భరోసా కల్పించడం జరిగినది.

# ఫిర్యాదు చేసిన పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీ



**నిజామాబాద్, ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):** గ్రామ సర్పంచ్ లు లేనందున గ్రామాలలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆలూర్ మండల పరిధిలోని కల్లేడి గ్రామంలో మురికి కాలువలు తీయకుండా చాలా రోజుల నుండి ఉండడంతో గ్రామ ప్రజలు,పంచాయతీ సెక్రెటరీ కి ఎన్నిసార్లు మొర పెట్టుకున్న పట్టించుకుంటలేడు అని మురికి కాలువ కూడుకుపోయి నీరు వాకిట్లోకి చేరుకుంటుందని దీని వల్ల దోమలు తయారవుతున్నాయని,ఇంట్లో భోజనం చేస్తుంటే దుర్వాసన వస్తుందని తెలిపారు. సెక్రెటరీ కి చెప్పిన ఇతర సిబ్బందికి చెప్పిన పట్టించు కోవడం లేదు. ఇప్పటికైనా తక్షణమే పంచాయతీ సెక్రెటరీ చర్యలు తీసుకుని మురికి కాల్వలను శుద్ధి చేయాలని ప్రజలు మీడియాతో వాపోయారు.

# మహాశివరాత్రి మహోత్సవము సందర్భంగా ముదునూరు కి ఆహ్వానం తెలిపిన వేళంగి గ్రామ ప్రజలు



**శంఖవరం,ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):కాకినాడ జిల్లా,** మహా శివరాత్రి మహోత్సవ కార్యక్రమానికి మురళిరాజు కి ఆహ్వాన పత్రిక అందజేసిన ధారమల్లాపురం సమీపంలో వేళంగి పంచాయితీ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు. ముదునూరు మురళి కృష్ణంరాజు మాట్లాడుతూ శంఖవరం మండలంలో ఈనెల 26వ తారీకు జరగబోయే శ్రీశ్రీశ్రీ ధార మల్లికార్జున స్వామి వారి మహా శివరాత్రి మహోత్సవానికి తప్పకుండా వస్తానని మల్లికార్జున స్వామి ని దర్శించుకుంటానని వచ్చిన పెద్దలతో చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వేలంగి సర్పంచ్ పెద్ద మల్లాపురం మాజీ సర్పంచ్, మరియు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది.

# కొండాపూర్ లో ఎమ్మెల్సీ ప్రచారాన్ని వేగవంతం చెయ్యని బిజెపి.



**కొండాపూర్,ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):** కొండాపూర్ పట్టభద్రులను ఆకర్షించడంలో బీజేపీ పట్టభద్రులను ఆకర్షించడంలో బిజెపి ఫెయిల్ అయింది. ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27 వ తేదిన జరగనుండడంతో బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పరిధిలో దిగగా టీచర్స్ ఎమ్మెల్సీ కొమురయ్య తరపున కొండాపూర్ మండలంలో బిజెపి నేతలు ప్రచారం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని కొంతమంది బిజెపి కొంతమంది బీజేపీ నేతలు చర్చించుకుంటున్నారు. కట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డికి గెలుపే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్న కొండాపూర్ మండలంలో ఓటర్లు అధికంగా ఆసక్తి చెబుతున్న వారిని ఆకట్టుకునెందుకు బీజేపీ ప్రచారం చప్పా గా సాగుతుందని బీజేపీ నేతలే బహిరంగంగా చెప్పుకుంటున్నారు. కొండాపూర్ మండలంలో బిజెపి హై కమాన్ సైతం పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించకపోవడం చేస్తుంటే వారి పని తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

# నారాయణపేట జిల్లాలో నేడు సీఎం పర్యటన..షెడ్యూల్ ఇదే!



**నారాయణపేట ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నారాయణపేట జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 11:30 గంటలకు బేగంపేట నుంచి హెలికాప్టర్ లో కొడంగల్ నియోజకవర్గంలోని పోలేపల్లి ఎల్లమ్మను దర్శించుకుని పూజలు చేయనున్నారు. 12 గంటల 25 నిమిషాలకు తిరిగి ఆయన హెలికాప్టర్ లోనే 12 గంటల 50 నిమిషాలకు నారాయణపేట జిల్లా కేంద్రం సింగారంకు చేరుకుంటారు. అక్కడ జిల్లా మహిళా సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ,అప్పక్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషాల తరువాత ప్రభుత్వ ఆసుపత్రి భవన సముదాయాన్ని ప్రారంభించి, మెడికల్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడుతారు. వీటితోపాటు మొత్తం 13 అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనంతరం నారాయణపేట జిల్లా కేంద్రంలో రెండు గంటల పది నిమిషాల నుంచి నిర్వహించే బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి సారాద్యంలో అధికార యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# సుప్రీం తీర్పు వల్లే ఎస్సీ వర్గీకరణకు బాటలు.. రేవంత్, మోదీ చేసిందేమీ లేదు : ఎమ్మెల్సీ



**హైదరాబాద్ ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):** సుప్రీంకోర్టు తీర్పు వల్లే ఎస్సీ వర్గీకరణకు బాటలు పడ్డాయని, ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో దళిత బంధు సాధన సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదు. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికను బయటపెట్టి.. వెంటనే వర్గీకరణ చేయాలి. దళితుల మధ్య పంచాయితీ పెట్టవద్దు% ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ఉండాలి. ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మరో మోసం చేశారు. వర్గీకరణకు, ఉద్యోగాల కల్పనకు ముఖ్యమంత్రి లింక్ పెడుతున్నారు. వర్గీకరణ వంకతో జాబ్ క్యాలెండర్ అమలును నిలిపివేయవద్దు. కోర్టు తీర్పు వచ్చి 6 నెలలు గడిచినా ఆలూలేదు చూలు లేదన్నట్లుగా ఉందని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు చెబితే నమ్మరని ఢిల్లీ నుంచి ప్రియాంగా గాంధీని తీసుకొచ్చి హామీ ఇప్పించారు. దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలకు బదులు 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు. ముఖ్యమంత్రికి ప్రభుత్వాన్ని నడపడం చేతకావడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి కుదేలు చేశారు. ఇప్పటికే కేసీఆర్ మంజూరు చేసిన దళిత బంధు నిధులను విడుదల చేయాలి. ధైర్యం ఉంటే 18 వేల దళిత కుటుంబాలకు దళిత బంధు డబ్బులను డిమాండ్ చేయాలి. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందే ఈ డబ్బులు విడుదల చేయాలి. ఎస్సీలకు బడ్జెట్‌లో 33 వేల కోట్లు కేటాయించి% కేవలం 9800 కోట్లే ఖర్చు చేశారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డిది మనసున్న ప్రభుత్వం కాదు.. మానవత్వం కూడా లేదు. రేవంత్ రెడ్డి ఆలోచన చిన్నది.. చూపు పెద్దవాళ్లపైనే ఉంది. అందుకే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి పూలదండ కూడా వేయలేదు. అంబేద్కర్‌ను, ఆయన వారసులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారు. అంబేద్కర్ జయంతిలోపు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కేబినెట్ మొత్తం వెళ్లి పూలదండలు వేయాలి. లేదంటే ప్రభుత్వం మూసివేసిన గేట్లను బద్దలుకొట్టి మేమే అంబేద్కర్‌ను గౌరవించుకుంటాం. అంబేద్కర్‌ని గౌరవించని ముఖ్యమంత్రి% మన ఆకలిని అర్థం చేసుకుంటారా..? అని కవిత ప్రశ్నించారు. అట్టడుగు వర్గాల వారిని వేలు పట్టుకొని ముందుకు నడిపించాలన్నది కేసీఆర్ ఆలోచన. పేదలు, అణగారిన వర్గాల కోసం పనిచేయాలని కేసీఆర్ ఎప్పుడూ అంటున్నారు. దళితులను ధనవంతులను చేయాలన్న ఉద్దేశంతో దళిత బంధును ప్రవేశపెట్టారు. ఎన్నికల కోసం% రానున్న తరాల కోసం కేసీఆర్ ఆలోచిస్తారు. అన్ని వర్గాలకు ఆత్మబంధువు అంబేద్కర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైంది. అంబేద్కర్‌పై ప్రేమను ప్రదర్శించడానికి 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు అని కవిత పేర్కొన్నారు.

# శంషాబాద్ చెరువును ధ్వంసం చేసి అక్రమ వెంచర్..

**-ఏకంగా 16 ఎకరాల 20 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఓ చెరువును ధ్వంసం**



**శంషాబాద్ ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):** ఏకంగా 16 ఎకరాల 20 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఓ చెరువును ధ్వంసం చేసి పూర్తిగా మట్టి నింపి అక్రమ వెంచర్ చేశారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి కుర్దు రెవెన్యూ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డు గొల్లపల్లిలో పరిధిలోని సర్వే నెంబర్ 185లో 16 ఎకరాల 20 గుంటల విస్తీర్ణంలో మాధవోని చెరువు ఉంది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం రావడంతో 16 ఎకరాల 20 గుంటల విస్తీర్ణంలో ఉన్న చెరువులో సగభాగం మేర చెరువు ఎయిర్పోర్ట్ ప్రహరీ గోడ పరిధిలోకి వెళ్ళగా మిగతా సగభాగం చెరువును రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారుల అండదండలతో పూర్తిగా చెరువును మట్టి తో నింపి చెరువు కనిపించకుండా చేసి అక్రమ వ్యక్తులకు తెరలేపారని మున్సిపల్ అధికారులకు,ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అయినా ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి కూడా చెరువు ఆక్రమణ స్థలాన్ని పరిశీలించలేదు అన్నారు. దీని అదురుగా చేసుకొని స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో చెరువు స్థలంతో పాటు అక్కడ ఉన్న దాదాపు 20 ఎకరాల్లో 111 జీఓకు విరుద్ధంగా అక్రమ వెంచర్లకు తెరలేపి భారీగా ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారన్నారు. ఇంత తతంగం జరుగుతున్న మున్సిపల్ అధికారులు కానీ ఇరిగేషన్ అధికారులు కానీ పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడంలేదని హైడ్రాధికారులకు సమాచారం ఇవ్వడంతో చెరువు ఆక్రమణ స్థలాన్ని హైడ్రాధికారులు ఇరిగేషన్ అధికారులు పరిశీలించాలన్నారు ఇప్పటికైనా చెరువు అక్రమ దారులపై కఠిన చర్యలు తీసుకొని చెరువును కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. చెరువు ఆక్రమణ అక్రమ వెంచర్లకు సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**మాధవోని చెరువును పరిశీలించిన హైడ్రా ఇన్స్పెక్టర్ తిరుమలేష్, ఇరిగేషన్ ఏఈ మౌనిక**

శంషాబాద్ మున్సిపాలిటీ గొల్లపల్లి పరిధిలో మాధవోని చెరువును పూడ్చి అక్రమ వెంచర్ చేస్తున్నారని ఫిర్యాదు రావడంతో గురువారం హైడ్రా సీఐ తిరుమలేష్ ఇరిగేషన్ మౌనిక చెరువు ఆక్రమణ స్థలాన్ని పరిశీలించి స్థానికులతో అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ వెంచర్ చేస్తున్నది ఎవరు, చెరువును పూడ్చింది ఎవరు అనే వివరాలు పూర్తిగా తెలుసుకుని ఫోటోలు వీడియోలు తీసుకున్నారు. 2013 లో ఉన్న గూగుల్ మ్యాప్ ఆధారంగా ఛాయాచిత్రాలను తీసుకుని అప్పటికి ఉన్న చెరువును ఇప్పుడు ఉన్న చెరువును పరిశీలించి చెరువు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతానికి ఇక్కడ జరిగే పనులను నిలిపివేయాలని అన్నారు.

# గిరిబాబుకు మాట ఇచ్చిన పెద్దిపాలెం వైసిపి కార్యకర్తలు



**ప్రత్తిపాడు,ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు మండల పరిధిలోని పెద్దిపాలెం గ్రామంలో వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు వైసీపీ కార్యకర్తలను అభిమానులను మర్యాదపూర్వకంగా కలిశారు ముద్రగడ గిరిబాబుకు పెద్దిపాలెం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు అభిమానులు గిరిబాబుకు స్వాగతం పలుకుతూ మేమంతా మీ వెంటే నడుస్తామని మీరు చేసే ప్రతి కార్యక్రమానికి మీతోనే నడుస్తామని గిరిబాబుకు హామీ ఇచ్చారు. గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ చేసిన సింగాపురం మాజీ సర్పంచ్ లచ్చయ్య



**శంకర్ పల్లి ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం):** వికారాబాద్ జిల్లా కేంద్రంలో 34వ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కాబట్టి అసోసియేషన్ తరపున శంకర్‌పల్లి మున్సిపాల్టీ సింగాపురం వార్డుకు చెందిన మాజీ సర్పంచ్ లచ్చయ్య కుమారుడు ప్రతాప్, పార్టీ గ్రామ మాజీ సర్పంచ్ మున్నూరు లక్ష్మణ్ లు కలిసి గురువారం సంగారెడ్డి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులకు జెర్సీ టీ షర్టులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులు కబడ్డీ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎర్రోళ్ల శివకుమార్, రుద్రారం శ్రీధర్, చాకలి నరసింహ, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా అధ్యక్షులు ముక్తార్ జానీ, ఆర్గనైజ్ సెక్రటరీ శివయ్య, క్రీడాకారులు నారాయణ, నవీన్, సురేష్, గౌతమ్, సంతోష్, సందీప్, అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ,ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం): యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని గొల్లెపల్లి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ బొడ్రాయి ప్రతిష్టాపన కట్ట మైసమ్మ పండుగ సందర్భంగా అమ్మవారిని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ ట్రోఫీ 17 వ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్.బి.ఐ. ఆర్.ఎం. లింగుస్వామి, మేనేజర్లు ఇబ్రహీం,రవీందర్.

ఖమ్మం,ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం): యువతకు అటు విద్య,ఇటు క్రీడలు ఎంతో అవసరమని అవి రెండు వారికి రెండు నేత్రాలు లాంటివని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ లింగుస్వామి,ఎస్ బి ఐ బ్యాంకు జెడ్పీ బ్రాంచ్ మేనేజర్ ఇబ్రహీం,రవీందర్ లు అన్నారు.గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ మెమోరియల్ టోర్ణమె%శీ%ట్ 17 వ ట్రోఫీ పేరుతో కొనసాగుతున్న సీనియర్ క్రికెట్ క్రీడాకారుల మ్యాచ్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.. ప్రస్తుత గ్రామీణ క్రీడాకారులే రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దబడాలని వారు ఆకాంక్షించారు..భవిష్యత్ లో మన దేశం తరపున కూడా ఆదే విధంగా యువత కృషి చేయాలని వారు అభిలషించారు... ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదువుకునే రోజుల్లో నుంచి నేటి వరకు తాము కూడా క్రీడా ప్రేమికులమేనని,యువత క్రికెట్,ఇతర జాతీయ స్తాయి క్రీడలలో చురుకుగా పాల్గొంటేనే అన్ని రంగాల్లోనూ రాణించవచ్చు అని వారు ఉద్ఘాటించారు.క్రీడాస్ఫూర్తితో ఆడుతూ..పలువురికి ఆదర్శంగా నిలువాలని కోరారు..ఖమ్మం అర్బన్, వర్సెస్ వైరా,కల్లూరు,వర్సెస్ ముదిగొండ,సత్తుపల్లి వర్సెస్ మణుగూరు జట్ల మ్యాచ్ లను వారు ప్రారంభించి క్రీడాకారుల్లో క్రీడాస్ఫూర్తిని ని%శీ%పారు. తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్,జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడాకారిణి అంజలిలు, పుష్పగుచ్ఛ%శీ% అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేతలకు బాబురావు జ్ఞాపకార్థంగా



రూలింగ్ ట్రోఫీని అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు.. తెల%శీ%గాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్ కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్,ను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు మతీన్ ముఖ్య అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో క్రీడాకారులు,యువ అ%శీ%పైర్లు తదితరులు పాల్గొన్నారు.

**క్రీడా పోటీల వివరాలు..**

సెమిఫైనల్ కు చేరిన కల్లూరు, మణుగూరు జట్లు.. హైలైట్స్.:: మూడు మ్యాచ్ లలో మణుగూరు జట్టు బౌలర్ దివ్యాంగుడు లాలయ్య తన క్రీడా ప్రతిభను కనబరిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.

## శ్రీశైలానికి బయలెల్లిన గొట్లపల్లి శివస్వాములు



పెద్దేముల్ ఫిబ్రవరి 20 (ప్రజాక్షేత్రం):: మండల పరిధిలో గొట్లపల్లి గ్రామానికి చెందిన శివస్వాములు శ్రీశైలంలోని మల్లికార్జున స్వామి దగ్గరకు గురువారం బయలుదేరారు. 21 రోజులపాటు దీక్షతో స్వామివారి సేవలో నిమగ్నమై, నిన్న గొట్లపల్లి మల్లికార్జున ఆలయం నుండి ఇడుముడులతో.. శివయ్య వస్తున్నామయ్యా నీ కొండకు అంటూ, ఓం నమోశివాయ నామ స్మరణతో, శ్రీశైలానికి బయలు దేరారు. ఈ కార్యక్రమంలో చిన్న మల్లప్ప, రవి, బలప్ప, విజయ్ కుమార్, శివకుమార్, బలప్ప, గణేష్, భాను, రాము, ప్రశాంత్, బలప్ప, బన్నీ, పురుషోత్తం, తులసిరాం, సోమిరెడ్డి, హరి, బలప్ప, బాలు స్వాములు, గొట్లపల్లి మాజీ సర్పంచ్ బంటు చంద్రప్ప, గురుస్వామి అనంతయ్య, గ్రామ పెద్దలు బంటు అంజిలప్ప స్వామి, పూజారి మల్లప్ప, కృష్ణారెడ్డి, శివస్వాముల కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి



నిజామాబాద్ ఫిబ్రవరి 20(ప్రజాక్షేత్రం): నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పేకాట స్థావరంపై గురువారం రైడ్ నిర్వహించారు.జిల్లా సిపి సింధు శర్మ ఐపీఎస్ ఆదేశాల మేరకు నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యంచ గ్రామ శివారులో పేకాట స్థావరంపై రైడ్ చేసి పదిమంది పేకాటరాయుళ్లని 9 సెల్ ఫోన్లు11 ద్విచక్ర వాహనాలు మరియు 47,720 నగదు స్వాధీనం చేసుకున్నామని టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య,స్పెషల్ పార్టీ సిబ్బంది తెలిపారు.అనంతరం వారిని నరిపేట్ పోలీస్ స్టేషన్ కు అప్పగించామని అన్నారు.



**అక్రమంగా తరలిస్తున్నఇసుక టిప్పర్ పట్టివేత**

నవీపేట్ పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో ఒక ఇసుక టిప్పర్ నం:టీ ఎస్ 16యుఏ 2283 గల దాన్ని ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని అట్టి టిప్పర్ ను మరియు డ్రైవర్ ను తదుపరి చర్య నిమిత్తం నవీపేట్ పి.ఎస్ ఎస్పై కు అప్పజెప్పనైనది.

## శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలలో వేడుకలలో హాజరైన ఎమ్మెల్యే

**-త్వరలోనే గిరిజనుల చిరకాల కోరిక నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ప్రకటించిన ఎమ్మెల్యే**

గద్వాల జిల్లా కేంద్రంలోని పి.జె.పి క్యాంప్ లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ప్రభుత్వం తరఫున ఏర్పాటుచేసిన శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఎమ్మెల్యే కి గిరిజన సోదరులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగత పలికారు.శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం లో కార్యక్రమంలో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులను పొందడం జరిగింది. కె.టి దొడ్డి ఎస్టీ గురుకుల పాఠశాల బాలికలు బంజార సంప్రదాయ వస్త్రాలను తొడిగించి సంప్రదాయ బద్ధంగా నృత్యల ను ప్రదర్శించారు. వాటిని ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్ తిలకించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గం బంజార సోదరులకు ముందుగా బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. బంజార సమాజపు ఆశాజ్యోతి సేవాలాల్ మహారాజ్ అని బంజారాలకు అహింస సిద్ధాంతన్ని నేర్పిన మహాత్ముడు ని కొనియాడారు. గతంలో గద్వాల ప్రాంతంలో తండాలను ఏ నాయకులు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. కేవలం ఓట్లు వేసి యంత్రాలకు మాత్రమే ఉపయోగించుకున్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు నుండి తండాల అభివృద్ధి కొరకు గత ప్రభుత్వంలో తాండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలక ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా



వచ్చే సంక్షేమ పథకాలను తండా లోని ప్రజలకు అందే విధంగా కృషి చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రతి తండా అభివృద్ధి కొరకు సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది గ్రామంలో కమ్యూనిటీ హాళ్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గద్వాల నియోజకవర్గం లో కె.టి దొడ్డి మండల లో తండాలు ఎక్కువగా ఉండడంతో మీ ప్రాంతంలోని విద్యార్థులు విద్యార్థులు చదువుకోవాలని ఉద్దేశంతో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి ప్రతి ఒక్కరు తమ పిల్లలను చదివించాలి లభించడం వల్ల భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి ఎరగ డానికి అవకాశం ఉంటుంది కాబట్టి అదే విధంగా ప్రభుత్వ రంగ ఉద్యోగాలు కూడా గిరిజన విద్యార్థులు రాణించాలని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం లో కూడా ముఖ్యమంత్రి సహకారంతో తాండాల అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ఎన్నో రోజుల నుండి గద్వాల జిల్లా కేంద్రంలో గిరిజన తండాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు చాలాసార్లు కోరడం జరిగింది. త్వరలోనే మీ అందరి కళ ను నెరవేర్చే విధంగా ప్రభుత్వ తరఫున స్థలాన్ని కేటాయించి త్వరలో భూమి పూజ ఏర్పాటు చేసి నిర్మాణం చేసే విధంగా కృషి చేస్తాను తెలిపారు. మీ అందరి ఆశీస్సులతో నేను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన జరిగింది కాబట్టి ప్రతి ఒక్క తాండ ప్రజలను ప్రతి ఒక్కరిని కాపాడుకునే బాధ్యత నాది ఎవరు కూడా అదేలా పడకండి ఎన్ని విధాలుగా అండగా ఉండి తండాల అభివృద్ధి నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గదర్శకులు నడవాలి ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా కృషి చేయాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ మనిషిగా జన్మించి మహనీయుని పేద ప్రజల గిరిజన తండాల ప్రజల్లో దేవుడిగా నిలిచాడు. సమాజానికి దూరంగా ఉంటూ పరిశుభ్రతను స్వచ్ఛతను అలవాటు చేసిన మహా యోగి సేవా లాల్ మహారాజ్ అని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ ప్రజల ముడ విశ్వాసలైన జంతు బలికి వతిరేకంగా బలంగా పోరాడరని అన్నారు. సేవా లాల్ మహారాజ్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలోని గిరిజన ప్రాంతాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్న నాయుకుడు ని వెంట నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, శ్రీను, నాయకులు షుకుర్, కురుమన్న, నాగేంద్ర యాదవ్, మాజీ సర్పంచ్ వీరేష్ నాయక్, నరేందర్ నాయక్, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురేష్ నాయక్, అధికారులు ,గిరిజన తండాల నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు వందనం 5000 ఆర్థిక సాయం చేసిన బ్రహ్మ కంప్యూటర్ మేనేజింగ్ డైరెక్టర్




గద్వాల పట్టణంలో వడ్లవీధికి చెందిన అంగన్వాడి కవిత 17.2.25 రాత్రి బైక్ పై పోతూ యాక్సిడెంట్ జరిగిన విషయం నేటివిశ్వం డెస్క్ రిపోర్టర్ పెట్టిన విషయం చూసి తెలుసుకుని స్పందించిన బ్రహ్మ కంప్యూటర్ మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణ. ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అన్నారు. 5000/- ఆర్థిక సాయాన్ని ఆమె కుమారునికి ఆఫీస్ దగ్గర ఇవ్వడం జరిగింది.

## ఈ నెల 22 గద్వాల లో జాబ్ మేళా

గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో శిక్షణ మరియు ఉపాధి కల్పించుటకు ఈనెల 22 వ తేదీన ఉదయం 11.00 గం. లకు బిసి స్టడీ సర్కిల్ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డాక్టర్ యం.ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులు 18 నుండి 35 సం%××% రాల వయస్సు ఉఒడి విద్యార్హత ఎస్ ఎస్ సి, ఇంటర్, ఐటిఐ ఎలక్ట్రీషియన్ డిప్లమా, ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండవలెనన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ అనతంరం హైదరాబాద్ , కర్నూల్ , గద్వాల్ జిల్లాల నందు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రథం ఫౌండేషన్ గద్వాల నందు(ఫోర్ వీలర్, హోటల్ మేనేజ్మెంట్, నర్సింగ్, డేటా ఎంట్రీ, షోరూం హోస్ట్)లతో పాటు నవభారత్ ఫర్టిలైజర్స్ (మార్కెటింగ్)లో అబ్బాయిలకు మాత్రమే మరియు ఎల్ %డ% టి కంపెనీ(మైక్రో ఫైనాన్స్ మార్కెటింగ్), కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించబడునని ఆమె తెలిపారు. ఇతర వివరములకు సెల్ నెంబర్ 9948570242, 6303430789 సంప్రదించగలరని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## దశాబ్దాల కళ నెరవేరింది... న్యాయం గెలిచింది ....

**- ఈ గెలుపు ప్రజల గెలుపు - ఎమ్మెల్యే**

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం కేంద్రంలో ఎన్నో ఏళ్ళుగా దశాబ్దాల కాలం నుండి మల్దకల్ మండల బస్టాండ్ స్థలం ఎన్నో రోజులుగా కోర్టులో ఉండడంతో బుధవారం న్యాయస్థానంలో ప్రభుత్వ స్థలమైన వాటికి న్యాయం స్థానంలో ప్రజల ఆస్తిగా గుర్తించి బస్టాండ్ తీర్పు రావడంతో న్యాయం గెలిచిన సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి మల్దకల్ ప్రజలకు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కి మల్దకల్ స్టేజ్ దగ్గర నుండి స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. శ్రీ శ్రీ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగింది. కోర్టు తీర్పులో న్యాయం గెలవడంతో ఎమ్మెల్యే కి గ్రామస్తులు మండల నాయకులు వివిధ సంఘాల నాయకులు ప్రజలు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్దకల్ మండలం గ్రామంలో బస్టాండ్ స్థలము ను కొంతమంది కబ్జా కోరలు కబ్జా చేయడం తో న్యాయస్థానానికి ఆశ్రయించిన ప్రజలకు నిన్న న్యాయస్థానంలో న్యాయమైన తీర్పు రావడంతో



ప్రజలందరికీ దశాబ్దాల కల సాకారం కావడం జరిగింది. మల్దకల్ గ్రామాల్లో స్వయంభు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉఒడడం వల్ల ఎంతో ప్రత్యేకత ఉంది . ప్రతి సంవత్సరం స్వామివారి బ్రహ్మోత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భక్తులు వచ్చి తమ మొక్కలను చెల్లించుకొని వెళ్తారు. కాబట్టి బస్టాండ్ ను ఉండడం వల్ల గ్రామంలో నూతన షాపింగ్ మాల్ కూడా ఏర్పాటు కావడం జరిగింది. మండలం అభివృద్ధికి కావడానికి అవకాశం ఉన్నది. బస్టాండులో వ్యాపారం వాణిజ్య సంస్థలు ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది విధంగా ప్రభుత్వం తరఫున నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు. నన్ను రెండుసార్లు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించిన ఆ వెంకటేశ్వర స్వామివారిని, ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మండల అభివృద్ధి కొరకు నా వంతు సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి సత్యం రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రహ్లాద రావు, నాయకులు అజయ్, చక్రం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తూం కృష్ణ రెడ్డి, రమేష్ రెడ్డి,నరసింహ రెడ్డి వెంకటన్న,యాకోబు, నర్సింహులు, లక్ష్మన్న, నరేందర్, మధు నాయకి, రాముడు ,సవారన్న, పరుశురాముడు, తిమ్మరాజు, ప్రభాకర్, బద్రి, మహేష్ కిరణ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, మండల యూత్ అధ్యక్షుడు తిమ్మప్ప నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కూలీ సినిమాలో పూజా హెగ్డే

సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన వేట్టయన్ సినిమా అక్టోబర్ 10న విడుదలైంది. దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా నిర్మించింది. ఈ సినిమాలో రజనీకాంత్ సరసన మలయాళ నటి మంజు వారియర్ నటించింది. క్రైమ్ అండ్ యాక్షన్ కథాంశంతో ఈ చిత్రం తమిళం, మలయాళం, తెలుగు, కన్నడ, హిందీ భాషలలో విడుదలైంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమా తర్వాత రజనీకాంత్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న కూలీ చిత్రంలో నటిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో రజనీకాంత్‌తో పాటు నాగార్జున, శృతి హాసన్, ఉపేంద్ర, సత్యరాజ్, చౌవిన్ షాహిర్ తదితరులు నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమానుంచి విడుదలైన పోస్టర్స్ సినిమా పై అంచనాలు పెంచేసింది. ఈ సినిమా మొదటి దశ షూటింగ్ పూర్తి కాగా, ప్రస్తుతం ఈ సినిమా తదుపరి దశ షూటింగ్ జరుపుకుంటుంది ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ సినిమా షూటింగ్ లో మరో ముద్దుగుమ్మ కూడా చేరిందని తెలుస్తోంది. ఓ స్టార్ హీరోయిన్ కూలి సినిమాలో స్పెషల్ సాంగ్ చేయనుందని టాక్ వినిపిస్తుంది. ఆ హీరోయిన్ ఎవరో కాదు టాలీవుడ్ బుట్టబొమ్మ పూజాహెగ్డే. కూలి సినిమాలో పూజాహెగ్డే . కూలి సినిమాలో పూజాహెగ్డే స్పెషల్ సాంగ్ లో స్టెప్పులేయనుందని తెలుస్తుంది. స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న పూజా హెగ్డే గతంలోను స్పెషల్ సాంగ్ లో స్టెప్పులేసింది. రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాలో పూజా స్పెషల్ సాంగ్ చేసింది. ఇప్పుడు సూపర్ స్టార్ తో డాన్స్ చేయనుందని తెలుస్తుంది. గతకొంత కాలంగా పూజకు బ్యాడ్ టైమ్ నడుస్తుంది.ఈ అమ్మడు చేసిన సినిమాల్ని ప్రేక్షకులను నిరాశపరిచాయి. రీసెంట్ గా చేసిన దేవ్ సినిమా కూడా బోల్తా కొట్టింది. దాంతో సూపర్ స్టార్ సినిమాలో స్పెషల్ సాంగ్ కు ఒప్పుకుందని తెలుస్తుంది.





# రాజమౌళికి రష్మి ప్రపోజ్ ?

యాంకర్ రష్మీ గౌతమ్ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి ప్రేమలో పడ్డారు. రష్మీ అయితే ఓ అడుగు ముందుకేసి తనతో కలిసి డ్యుయెట్ కూడా పాడేసింది. కాకపోతే అది కలలో! ఇదంతా రీల్ లైఫ్‌లో జరిగింది. వీరిద్దరి ప్రేమకహానీకి సంబంధించిన సన్నివేశం క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రష్మీ గౌతమ్ యాంకర్ అవడానికి ముందు సీరియల్స్ చేసింది. యువ సీరియల్‌లో ప్రధాన పాత్రలో నటించింది. ఇదే ధారావాహికలో రాజమౌళి కూడా అతిథి పాత్ర చేసినట్లు తెలుస్తోంది. అందుకు సంబంధించిన క్లిప్‌ను నెట్టింట వదిలారు. అందులో ఏముందంటే.. రష్మీ తన స్నేహితురాలితో కలిసి ఓ కెఫెలో కూర్చుంది. ఇంతలో రాజమౌళి అక్కడకు వస్తాడు. అది చూసిన రష్మీ ఫ్రెండ్.. ఇన్నిరోజులు నీకు ఫోన్ చేస్తోంది రాజమౌళియా? అని అడుగుతుంది. అటు రష్మీ మాత్రం తనతో ఇన్నాళ్లూ కబుర్లాడింది రాజమౌళి అని తెలిసేసరికి గాల్లో తేలుతుంది. జింతాత జితా జితా పాటకు తనతో కలిసి స్టెప్పులేస్తున్నట్లు కలగంటుంది. వెంటనే తేరుకుని తన ఫ్రెండ్‌ను అక్కడినుంచి పంపించేస్తుంది.



**అంకుల్ అయ్యుంటే..**

ఇంతలో జక్కన్న.. రష్మీ దగ్గరకు వస్తాడు. ఆమె సంతోషంతో.. నేనిదంతా నమ్మలేకపోతున్నాను. ఇన్నిరోజులు నాతో మాట్లాడుతుంది మీరా? అని అడుగుతుంది. అందుకు జక్కన్న రోజులు కాదు గంటలు.. అరగంటకోసారైనా మాట్లాడాలిగా అని డైలాగ్ వదులుతాడు. నేను అంకుల్ అయ్యుంటే ఏం చేసేవాడివని ప్రశ్నించగా పర్లేదు, నేను ఆంటీనయ్యేదాన్ని అని రష్మీ రిప్లై ఇచ్చింది. త్వరగా వెళ్లిపోవాలని రాజమౌళి అంటే అప్పుడే వెళ్లాలా అని అతడి చేయి నిమురుతుంది.

**రాజమౌళికి ప్రపోజ్ చేసిన రష్మీ**

ఏంటో చెప్పమని ఆరా తీస్తే రష్మి కనురెప్పలు టపాటపా కొడుతుంది. అది అర్థం చేసుకోలేని రాజమౌళి కళ్లు మండుతున్నాయా? అని అడుగుతాడు. దీంతో హీరోయిన్ కోపంతో ఊగిపోతూ షటప్.. దానర్థం ఐ లవ్యూ... నీక్కూడా తెలీదా? అని అరిచేస్తుంది. ఇది చూసిన జనాలు ఇదెప్పుడు జరిగిందని ఆశ్చర్యపోతున్నారు. రాజమౌళి కళాకారుడే.. రష్మిది చిన్న వయసు కాదన్నమాట.. ఇదెక్కడి కాంబినేషన్‌రా మావా అంటూ కామెంట్లు చేస్తున్నారు. కింగ్ నాగార్జున.. 2007లో యువ సీరియల్ నిర్మించారు. ఇందులో రష్మీ ప్రధాన పాత్రలో నటించింది.

# పాతికేళ్ల తర్వాత కలుస్తున్న 'వాలి' జంట



అజిత్ కెరీర్ ని మలుపు తిప్పిన సినిమాల్లో వాలి ప్రధానమైంది. దర్శకుడు ఎస్జె సూర్య ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన బ్లాక్ బస్టర్ కూడా ఇదే. తమిళంలోనే కాక తెలుగులోనూ సూపర్ హిట్ కొట్టింది. అన్నదమ్ములుగా ఒక నెగటివ్ ఒక పాజిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్ ని అజిత్ పోషించిన తీరు గురించి ఎంత చెప్పినా తక్కువే. బావ కళ్ళలో పడి నలిగిపోయే హీరోయిన్ గా సిమ్రాన్ కూడా మంచి పెర్ఫార్మన్స్ ఇచ్చింది. దేవా పాటలు మ్యూజిక్ లవర్స్ ని ఊపేశాయి. తర్వాత ఈ ఇద్దరు ఉన్నయ్ కోడు ఎన్నై చేశారు కానీ అది ఫ్లాప్ అయ్యింది. నవీన్ వడ్డే పెళ్లి రీమేక్ అవళ్ వరువాళా మంచి విజయం సాధించింది. ఇదంతా పాతికేళ్ల క్రితం నాటి ముచ్చట. తర్వాత అజిత్, సిమ్రాన్ కలయికలో సినిమా రాలేదు. మళ్ళీ ఇన్ని సంవత్సరాల తర్వాత తెరమీద కలవబోతున్నట్టు చెన్నై అప్డేట్. ఆధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న గుడ్ బ్యాడ్ అగ్లీలో సిమ్రాన్ కో స్పెషల్ క్యామియో ఇచ్చారట. ఇంకా అధికారికంగా ప్రకటించలేదు కానీ దాదాపుగా లాకైనట్టే. అజిత్ కు వీరాభిమాని అయిన ఆధిక్ కు వాలి ఫేవరెట్ మూవీ. అందుకే ఆ కాంబోని ఈ రూపంలో అయినా రిపీట్ చేయాలనే ఉద్దేశంతో స్పెషల్ ఎపిసోడ్ డిజైన్ చేశాడట. సపోర్టింగ్ ఆర్టిస్టుగా మారిపోయిన సిమ్రాన్ తో అజిత్ కు ఎలాంటి సీన్లు ఉండబోతున్నాయో. ఏప్రిల్ 10 విడుదల కాబోతున్న గుడ్ బ్యాడ్ అగ్లీ మీద అభిమానులు విపరీతమైన అంచనాలు పెట్టుకున్నారు. విడాముయార్చి (పట్టుదల) తీవ్రంగా నిరాశ పరచడంలో పుష్ప నిర్మాతలు బ్లాక్ బస్టర్ ఇస్తారనే నమ్మకంతో ఎదురు చూస్తున్నారు.



# 'మజాకా' నుండి వచ్చిన మాస్ డాన్స్ నంబర్

సందీప్ కిషన్ నటించిన 'మజాకా' మూవీ శివరాత్రి కానుకగా ఈ నెల 26న జనం ముందుకు రాబోతోంది. త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో దీనిని అనిల్ సుంకరతో కలిసి రాజేశ్ దండా నిర్మిస్తున్నాడు. రీతువర్మ హీరోయిన్. రావు రమేశ్, అన్షు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. సెన్సార్ బోర్ట్ ఈ మూవీకి యు/ఎ సర్టిఫికెట్ ఇచ్చింది. సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైన్ మెంట్ తో ఉంటుందని, హెల్తీ కామెడీతో అన్ని వర్గాలను అలరిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. తాజాగా 'మజాకా' మూవీని నుండి 'పగిలి' అనే మాస్ డాన్స్ నంబర్ ను రిలీజ్ చేశారు. ఈ సినిమాకు లియోన్ జేమ్స్ స్వరాలు సమకూర్చాడు. కాసర్ల శ్యామ్, ప్రసన్న కుమార్ బెజవాడ రాసిన ఈ పాటను మహాలింగం, సాహితీ చాగంటి, ప్రభ పాడారు. ఈ సాంగ్ లో సందీప్ కిషన్ ఎనర్జిటిక్ మాస్ డాన్స్ మూమెంట్ అదిరిపోతాయని మేకర్స్ చెబుతున్నారు. మ్యాసీవ్ అండ్ వైబ్రెంట్ సెట్స్ లో ఈ పాటను శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో చిత్రీకరించారు. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన ఫస్ట్ సింగిల్ బ్యాచులర్స్ ఆంథమ్, సెకండ్ సింగిల్ బేబీ మా చార్ట్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. ఈ చిత్రానికి కథ, కథనం, సంభాషణలు: ప్రసన్నకుమార్ బెజవాడ

# బుచ్చిబాబుకు అంత నమ్మకం ఏంటో..



గ్లోబల్‌స్టార్ రామ్ చరణ్ 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు కాంబినేషన్‌లో ఆర్‌సీ 16 తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే! జాన్వీ కపూర్ హీరోయిన్. తాజాగా నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'బాపు' చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా బుచ్చిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ సినిమాపై ఆయన ఆసక్తికర కామెంట్ చేశారు. "మా నాన్న చాలా కష్టపడి మమ్మల్ని పెంచారు. ఆయన మా నుంచి భౌతికంగా దూరమై ఏడాది అవుతోంది. 'ఉప్పెన' సినిమా విడుదల సమయంలో ఆయన చేసిన పని ఇంకా గుర్తుంది. థియేటర్ గేట్ బయట నిలబడి 'సినిమా బాగుందా' అని వచ్చిన వారందరినీ అడిగేవారట. ఆయన సినిమా కూడా చూడకుండా థియేటర్‌కు వచ్చిన వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. నేను ప్రస్తుతం తీస్తున్న రామ్‌చరణ్ సినిమా బాగుందా అని ఎవరినీ అడగాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అది కచ్చితంగా హిట్ అవుతుంది" అని చెప్పారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోను ఫ్యాన్స్ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఇటీవల శంకర్ దర్శకత్వంలో చరణ్ హీరోగా వచ్చిన భారీ చిత్రం గేమ్ ఛేంజర్ ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో అభిమానులు ఆరర్‌సీ 16పై అంచనాలె పెంచుకున్నారు. 'బాపు' ఈవెంట్‌కు దర్శకుడు నాగ్ అశ్విన్ కూడా అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. "తెలుగు ఆడియన్స్ చాలా మంచివాళ్లు. సినిమా బడ్జెట్‌ను చూడరు. కథ బాగుంటే కచ్చితంగా హిట్ చేస్తారు. ఈ సినిమా కూడా హిట్ కావాలని కోరుకుంటున్నాను. నేను తండ్రి అయిన తర్వాత ఆ గొప్పతనం తెలిసి వచ్చింది" అని అన్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330